## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers
JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:43 | గురువారం , సెప్టెంబర్ 4 ,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ‘మధ్యాహ్న భోజనం’ వాహనాలపై పసుపు రంగు తొలగించండి: మంత్రి లోకేశ్

అమరావతి: విద్యారంగాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు.
పేజి 2లో ▶




## తితిదే ఆసుపత్రుల్లో సేవ చేసేందుకు భక్తులకు అవకాశం: బీఆర్ నాయుడు

తిరుమలలోని బిగ్ క్యాంటీన్లు, జనతా క్యాంటీన్లకు టెండర్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించామని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.
పేజి 2లో ▶



## నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతోందో చూసుకోండి:

### ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు


2లో

ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడి

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

- కాంగ్రెస్ అంటేనే పేదలపక్షం
- ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతను నెరవేరుస్తున్న పొంగులేటి
- పదేళ్లుగా లేని రేషన్ కార్డులు ఇచ్చాం
- పేదలందరికీ సన్నబియ్యం సరఫరా
- బిఆర్ఎస్ సచ్చిన పాము..దానిని మళ్లీమళ్లీ చంపడమెందుకు?
- లక్షకోట్లను పంచుకోవడంలో కెసిఆర్ కుటుంబంలో కలహాలు
- కత్తులతో ఒకరినొకరు పొడుచుకుంటున్నారు
- వారి పంచాయితీలో తలదూర్చే సమయంమాకెక్కడిది



హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చండ్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు.



ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిది. పేదల కష్టాలు మాకు తెలుసు కాబట్టే .. పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు–.. కొత్త రేషన్ కార్డులు అంటే ఏంటో తెలియదు. మా ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చాం. మేము ఏ బియ్యం తింటున్నామో.. పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నాంఅని రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ విషనాగు. ఈ పాములో కాలకూట విషం ఉంది.
పేజి 2లో ▶

## ఖైరతాబాద్‌లో భక్తుల రద్దీ.. మహా గణపతి దర్శనానికి 3 గంటలు



హైదరాబాద్: ఖైరతాబాద్‌లో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. 8వ రోజు విశ్వరూప మహాగణపతి దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. భక్తులతో క్యూలైన్లు కిటకిటలాడుతున్నాయి. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి బడా గణేష్‌ను దర్శించుకోవడానికి భక్తులు తరలివస్తున్నారు. దీంతో లక్డీకాపూల్, ట్యాంక్‌బండ్, సచివాలయం మార్గాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వారం రోజుల్లో దాదాపు 12 లక్షల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం.

### . హాజరు కానున్న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా



హైదరాబాద్: గణేశ్ నిమజ్జనంలో పాల్గొనేందుకు ఈ నెల 6న కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా హైదరాబాద్‌కు రానున్నారు. మధ్యాహ్నం 1:10కి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఐటీసీ కాకతీయకు చేరుకుంటారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు బీజేపీ ముఖ్య నేతలతో భేటీకానున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తంపై ఆరా తీయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

మధ్యాహ్నం 3 నుంచి 3:30 వరకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి 46 ఏళ్ల ప్రయాణంపై ఐటీసీ కాకతీయలో ఏర్పాటు చేసే ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర హోంమంత్రి ప్రారంభించి.. కమిటీ సభ్యులతో గ్రూప్ ఫోటో దిగనున్నారు. 3:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్ఎస్‌బీ 28వ బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌కి వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. ఐటీసీ కాకతీయ నుంచి సాయంత్రం 4 గంటలకు మొజాంజాహీ మార్కెట్ వినాయక చౌక్‌కు చేరుకుని గణనాథులకు స్వాగతం పలకడంతో పాటు గణేష్ శోభాయాత్రను ఉద్దేశించి ప్రసంగిస్తారని భాజపా వర్గాలు తెలిపాయి.


## రైతుల ముసుగులో రాజకీయాలు చేస్తే ఖబడ్దార్: సీఎం చంద్రబాబు



అమరావతి: అన్ని జిల్లాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. సచివాలయంలో ఎరువుల లభ్యతపై సీఎం మీడియాతో మాట్లాడారు. కొందరు కావాలనే యూరియాను దారి మళ్లిస్తున్నారని మండిపడ్డారు. దారి మళ్లించిన వారిపై కేసులు నమోదు చేశామని, రూ. 3కోట్ల విలువైన యూరియాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఫేక్ పార్టీ, నేరాలను నమ్ముకున్న పార్టీ ఎరువులపై విష ప్రచారం చేస్తోందని విమర్శించారు.

“సకాలంలో యూరియా, ఎరువులు సరఫరా చేయడమే మా లక్ష్యం. యూరియాకు సంబంధించి ఎవరూ ఆందోళన చెందవద్దు. ప్రస్తుతం రాష్ట్రంలో 6.65లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. త్వరలో 2.71లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోకి వస్తుంది. నాలుగేళ్లలో సగటున 36.71లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వాడాలనుకున్నాం.
పేజి 2లో ▶

## భాజపా కలిసి భారత రాష్ట్ర సమితిపై కుట్ర చేస్తున్నాయి: కేటీఆర్



ఎర్రవల్లి: కాంగ్రెస్ 21 నెలల పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఎర్రవల్లిలో మీడియాతో ఆయన మాట్లాడారు. “ప్రతి రైతూ అప్పటి రోజులే బాగుండేవేని అంటున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా హుస్సేన్‌సాగర్ వంటివి రోజుకు రెండు నింపొచ్చు. ఆ ప్రయత్నమే కేసీఆర్ చేశారు. అంతటి గొప్ప కాళేశ్వరం కట్టిన కేసీఆర్‌పై సీబీఐ కేసులు పెడుతున్నారు. సీబీఐ అనేది భాజపా జేబు సంస్థ అని రాహుల్‌గాంధీ రోజూ అంటున్నారు. కాంగ్రెస్, భాజపా కలిసి భారత రాష్ట్ర సమితిపై కుట్ర చేస్తున్నాయి”అని కేటీఆర్ విమర్శించారు.

## రైతుల ముసుగులో రాజకీయాలు చేస్తే ఖబడ్దార్: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

గత పదిరోజుల్లో 25వేల మె.ట యూరియా పంపిణీ చేశాం. మరో పది రోజుల్లో 44,580 మె.ట యూరియా వస్తోంది. ఏ రైతుకు యూరియా కొరత లేకుండా చూడాలని ఆదేశించాం. ఆధార్ ద్వారా ఎవరికెంత యూరియా కావాలో పంపిణీ చేస్తాం. ఎరువుల అక్రమాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం.

రాష్ట్రంలో నేర్ధులు ఎక్కువయ్యారు. కృష్ణా జిల్లాలో యూరియా లారీని వైకాపా నేత అడ్డుకొని వివాదం చేశాడు. రైతుల ముసుగులో వైకాపా కార్యకర్తలు రాజకీయాలు చేస్తే ఖబడ్దార్. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తారని ఎవరు చెప్పారు?ప్లాంట్ సమర్థతను పెంచడానికి కొన్ని సర్వీసులను ఔట్‌సోర్సింగ్ చేస్తారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.12వేల కోట్లు నిధులు వచ్చాయి. ఔట్‌సోర్సింగ్ నెపంతో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. ఫేక్ రాజకీయాలు చేస్తే ఎవరినీ వదిలిపెట్టను. సామాజిక మాధ్యమాల్లో ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే సహించం. ఎరువుల కొరత ఉందని చెబితే.. అక్కడికి నేనే వెళ్తా. నిజంగా యూరియా కొరత ఉంటే అధికారులపై చర్యలు తీసుకుంటాం. యూరియా కొరత లేకున్నా దుష్ప్రచారం చేస్తే జైలులో వేస్తాం. ప్రతిపక్ష హోదా అడగడానికి వైకాపాకు బుద్ధి ఉందా? ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేము కాదు.. ప్రజలు. వాళ్ల అరాచకాలు చూసి.. ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. గులకరాయి, గుండెపోటు, కోడికత్తి డ్రామా, బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజా సమస్యలపై శ్రద్ధ ఉంటే.. అందుకు అనుగుణంగా పనిచేయాలి”అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ‘మధ్యాహ్న భోజనం’ వాహనాలపై పసుపు రంగు తొలగించండి: మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి

నిన్న కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం సీకే దిన్నె హైస్కూల్‌లో అధునాతన అడ్వాన్స్‌డ్ స్మార్ట్ కిచెన్‌తో పాటు, సమీప పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తరలించే వాహనాలను మంత్రి ప్రారంభించారు. వాహనాలపై పసుపు రంగు ఉండటాన్ని గమనించిన లోకేశ్.. వెంటనే ఆ రంగు మార్చాలని కలెక్టర్‌కు సూచించారు. స్కూల్ ఎడ్యుకేషన్ కలర్ కోడ్ అయిన గ్రీన్, బ్రౌన్, రెడ్ కలర్స్ వాడాలని తెలిపారు.

## తితిదే ఆసుపత్రుల్లో సేవ చేసేందుకు భక్తులకు అవకాశం: బీఆర్ నాయుడు

మొదటి పేజీ తరువాయి

తిరుమల: తిరుమలలోని బిగ్ క్యాంటీన్లు, జనతా క్యాంటీన్లకు టెండర్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించామని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. బుధవారం తిరుమలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈవో శ్యామలరావుతో కలిసి ఆయన మాట్లాడారు. భక్తులకు మరింత రుచికరమైన ఆహారం అందించాలని ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. గతంలో క్యాంటీన్ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారని గుర్తు చేశారు.

తితిదే ఆధ్వర్యంలోని ఆస్పత్రుల్లో సేవ చేసేందుకు భక్తులకు అవకాశం కల్పిస్తున్నట్లు బీఆర్ నాయుడు తెలిపారు. ఆస్పత్రుల్లో సేవ చేయాలనుకునే భక్తులకు ‘శ్రీవారి సేవ ట్రైనర్’ పేరుతో మూడ్రోజులపాటు శిక్షణ ఇస్తామన్నారు. ఈ సేవ చేయడానికి వచ్చే భక్తులకు కనీసం డిగ్రీ విద్యార్హత ఉండాలని చెప్పారు. సేవకులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. తిరుపతిలోని స్విమ్స్, బర్డ్ ఆసుపత్రుల్లోనూ వారి సేవలు వినియోగించుకుంటామన్నారు. విదేశాల నుంచి చాలా మంది భక్తులు శ్రీవారి సేవకు ముందుకొస్తున్నారని, ఎన్ఆర్ఐ భక్తుల సేవలు కూడా వినియోగించుకుంటామని తెలిపారు.

## కాళేశ్వరం నుంచి దృష్టి మరల్చేందుకే కవిత అంశం: బండి సంజయ్

హైదరాబాద్: కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ రిపోర్టులు వచ్చాక కూడా కాలయాపన చేశారని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. మరి ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేస్తే ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి దృష్టి మరల్చేందుకే కవిత అంశం ముందుకు వచ్చిందన్నారు. కాళేశ్వరం, గొర్రెలు, బర్రెల కుంభకోణంపై చర్చ జరగాలని అన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు





మొదటి పేజీ తరువాయి

అయితే, ప్రజలు దాని కోరలు ఎప్పుడో పీకేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డితో కుమ్మక్కయ్యారంటూ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. లక్ష కోట్లు-దోచుకున్న వ్యక్తి ఇంట్లో కలహాలు మొదలయ్యాయి. పంపకాల్లో తేడాలు వచ్చి ఒకరినొకరు కొట్టుకుంటున్నారు. అక్క, అన్న, చెల్లి, బావ ఒకరినొకరు కత్తులతో పొడుచుకుంటున్నారు. దోపిడీ సొమ్ము వాళ్లింట్లో చిచ్చు పెట్టింది. సంపాదించుకున్న టీవీలు, పేపర్ల కోసం కొట్టుకుంటున్నారు. వాళ్లు వాళ్లు కొట్టు-కుంటూ మాపై నిందలు వేస్తున్నారు. మీ పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు. చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం మాకేముంది. బీఆర్ఎస్ ను ప్రజలే బొందపెట్టారని సీఎం రేవంత్ మండిపడ్డారు. దామరచర్ల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సొంతిల్లు అనేది ప్రతి పేదవాడి జీవితస్వప్నం అని.. గత పదేళ్లు పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని అన్నారు. ఏటా 2 లక్షల ఇళ్లు కట్టినా పదేళ్లలో 20 లక్షల మందికి వచ్చేవని.. కానీ డబుల్ బెడ్‌రూమ్ ఇళు అంటూ గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనబడుతోంది. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్ తెచ్చిన ధరణికి పాతరేసి భూభారతి తీసుకొచ్చి రైతుల సమస్యలు పరిష్కరించామని వెల్లడించారు. మునుపెన్నడూ లేని విధంగా రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు బర్రెలు, గొర్రెలు కాచుకోవాలని కేసీఆర్ పార్టీ వాళ్లు అంటారని.. వాళ్ల పిల్లలు మాత్రం చదువుకుని రాజ్యం ఏలి దోచుకుంటారట అంటూ తీవ్రంగా విమర్శించారు. టీవీలు, పేపర్లు సంపాదించుకున్నారు.. వాటి కోసం కొట్టు-కుంటు-న్నారని ఆరోపించారు. దోపిడీ సొమ్మే ఇవాళ వాళ్ల మధ్య చిచ్చు పెట్టిందని, వాటాల కోసం వాళ్లు వాళ్లు కొట్టుకుంటూ మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలే బొంద పెట్టారని.. సచ్చిన పామును చంపాల్సిన అవసరం మాకేముందని ఎద్దేవా చేశారు. మీ కుటుంబ పంచాయితీలోకి మమ్మల్ని లాగొద్దని హెచ్చరించారు. బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల పైలాన్???ను ఆవిష్కరించారు సీఎం రేవంత్. అనంతరం ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్దిదారులతో కలిసి గృహ ప్రవేశం చేశారు. తెలంగాణ తొలి దశ ఉద్యమం ఖమ్మం జిల్లా పాల్వంచలోనే మొదలైందని, ఖమ్మం జిల్లా ప్రజల తెలంగాణకు దిశ దిశను చూపించారన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాలని కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలిశారు. ఇది ఎన్నికల స్టంట్ కాదు. ప్రజలు ఆలోచన చేయాలి. రోటి, కప్డా, మకాన్ అనే నినాదాన్ని నాడు ఇందిరమ్మ కొనసాగిస్తే, అదే నినాదాన్ని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గల్లీ గల్లీ.. ఊరు ఊరు తిరిగి ప్రతి పేద వాడికి 25 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు ఉన్న ఊర్లోనే ఓట్లు- అడుగుతామని 2023 ఎన్నికల్లో కేసీఆర్‌కు సవాలు విసిరా. పేదలు ఇందిరమ్మ ఇళ్లలోకి గృహ ప్రవేశం చేసినప్పుడు కలిగిన ఆనందం నేను జూబ్లీహిల్స్‌లో గృహప్రవేశం చేసిన రోజు కూడా రాలేదన్నారు. 4500 ఇండ్లు కేవలం అశ్వరావు పేటకు ఇచ్చా. కొందరికి పేదరికం అంటే ఎక్స్ కర్షన్.. మేము పేద వర్గంలో పుట్టి పెరిగి, వారితో అన్ని సమానంగా పంచుకున్నాం. పేదలుగా బతకడం మా జీవన విధానం. పేదరికం తెలిసి, కుటుంబ సభ్యులుగా భావించే పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇందిరమ్మను పేద ప్రజల గుండెల్లో అమ్మలా గుడి కట్టుకున్నారు. పేదలు కళ్లు కాయలు కాసేలా వేచి చూసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమం అందలేదు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయస్ఫూర్తి కలిగిన జిల్లా. అందుకే ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రులను చేశాం. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి. పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉండి ఉంటే పేద వర్గాల కష్టాలు తీరిపోయేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కర్యక్రమంలో మంత్రి పొంగులేటి, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# చిన్నమొత్తమే రూ.కోట్ల నిధిగా మారుతుంది

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: దేశంలో 2047 నాటికి కార్మిక బలగం, అసంఘటిత రంగంలోని కార్మికులందరినీ జాతీయ పింఛను పథకం (ఎన్‌పీఎస్) పరిధిలోకి తీసుకువచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నామని పీఎఫ్ఆర్‌డీఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మమత రోహిత్ తెలిపారు. ప్రస్తుతం అటల్ పింఛను యోజన, ఎన్‌పీఎస్ కింద 8 కోట్ల మంది ఖాతాదారులు ఉన్నారని,

రూ.15.56లక్షల కోట్ల ఆస్తులున్నాయని పేర్కొన్నారు. దేశంలో 46 కోట్ల మంది కార్మిక బలగం ఉంటే.. 17 కోట్ల మందికి మాత్రమే పింఛను ప్రయోజనాలు ఉన్నాయని వెల్లడించారు. వ్యవసాయ కార్మికులు, సూక్ష్మ చిన్నతరహా పరిశ్రమలు, మహిళలను, పిల్లలను ఈ పథకం పరిధిలోకి తీసుకువచ్చి భవిష్యత్తుకు మార్గం వేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ రైతులు, కార్మికులకు మరింత అవగాహన కల్పించి, ఈ పథకంలో చేర్చేందుకు ప్రైవేటు సంస్థలు, సొసైటీలు, సంఘాల భాగస్వామ్యం తీసుకోనున్నట్లు వెల్లడించారు. వ్యవసాయదారులు, మహిళల కోసం మరిన్ని పథకాలు తీసుకువచ్చే ఆలోచనలో ఉన్నామన్నారు. పీఎఫ్ఆర్‌డీఏ కొత్తగా ప్రవేశపెట్టిన ఎన్‌పీఎస్ జరూరీహై (విత్తన పొదుపు పింఛను పంట), ఎన్‌పీఎస్ వాత్సల్య (పిల్లల భవిష్యత్తు కోసం) పథకాలపై ‘ఈనాడు’తో మమత రోహిత్ మాట్లాడారు.

ఎన్‌పీఎస్‌లో ఇప్పటికే పాక్షిక ఉపసంహరణలకు అవకాశముంది. లాకిన్ పీరియడ్ తరువాత



అత్యవసరాలైన వైద్యసేవలు, విద్య, పిల్లల వివాహాలు, గృహాలు కొనుగోలు చేసేందుకు మూడుసార్లు కలిపి 25శాతం వరకు జమను ఉపసంహరించుకోవచ్చు. అవసరాల ఆధారంగా నిబంధనలు మార్చే అవకాశం ఉంది. అయితే ఇప్పటివరకు ఉపసంహరణ పరిమితి పెంచాలన్న డిమాండ్లు లేవు.

పదవీ విరమణ వయసు 60 ఏళ్లు అనుకుంటాం. కానీ చాలా మంది 60 ఏళ్లు దాటిన తరువాత కూడా పనిచేస్తున్నారు. అందుకే ఈ పథకంలో చేరే వయసును 70 ఏళ్ల వరకు పెంచాం. గతంలో 60 ఏళ్లు నిండగానే ఎన్‌పీఎస్ కార్పస్ నుంచి 60 శాతం ఏకమొత్తంగా ఉపసంహరించుకోవాలని, 40శాతం కార్పస్‌ను యాన్యుటీలో పెట్టాలన్న నిబంధన ఉండేది. ఇప్పుడు 75 ఏళ్ల వరకు ఏకమొత్తం, యాన్యుటీ అవకాశాన్ని పొడిగించుకునే అవకాశమిచ్చాం. తద్వారా 75 ఏళ్ల తరువాత ఉపసంహరించుకునే అవకాశం ఉంటోంది. అంటే అప్పటి వరకు పీఎఫ్ఆర్‌డీఏ వద్ద కార్పస్ నిల్వలు ఉండటంతో దానిపై వచ్చే రిటర్ను లబ్ధికూడా పెరుగుతోంది. ఆ తరువాత నెలవారీ పింఛనుకు అవసరమైన ప్రణాళిక చేయవచ్చు. సిస్టమెటిక్ విత్‌డ్రాయల్ ఆప్షన్ (ఎస్‌డబ్ల్యూపీ) కూడా పొందుపరిచాం.

ఎన్‌పీఎస్ నిధి నిర్వహణలో నూరుశాతం పారదర్శకత పాటిస్తున్నాం. 16 రెగ్యులేషన్స్ ఉన్నాయి. దగ్గర నుంచి ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం. అసంఘటిత రంగంలోని కార్మికులను ఎన్‌పీఎస్ పరిధిలోకి తీసుకురావాల్సిన అవసరముంది. ఇప్పటికే పీఎఫ్ఆర్‌డీఏ విస్తృత ప్రచారం నిర్వహిస్తోంది. ఆ రంగాన్ని చేరువ చేసుకోవాల్సిన అవసరముంది.

కొత్తగా ప్రకటించిన ఎన్‌పీఎస్ వాత్సల్య పథకంలో పుట్టిన వెంటనే ఖాతా తెరిచే అవకాశముంది. పీఎఫ్ లెక్కింపు క్యాలిక్యులేటర్, రిటర్నులు పరిశీలిస్తే పుట్టినప్పటి నుంచి ఖాతాలో వేసే చిన్నపాటి మొత్తం.. 75 ఏళ్ల నాటికి కోట్లాది రూపాయల కార్పస్ అవుతుంది.

యువత పింఛను పథకాలను సరిగా అర్థం చేసుకోవడం లేదు. పింఛను అనేది పెద్ద ప్రణాళిక అని, దీర్ఘకాలం నిధి లాక్ అవుతుందని భావిస్తున్నారు. సత్వర అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. వారందరికీ పింఛను ఉపయోగంపై అవగాహన కల్పిస్తున్నాం. యువతను పెద్దఎత్తున ఎన్‌పీఎస్‌లో చేర్చేందుకు ప్రణాళికలు చేస్తున్నాం అని తెలిపారు.

# నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతోందో చూసుకోండి:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి లోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా కవిత ప్రకటించారు.

పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్లు, వ్యక్తిగత లబ్ధి పొందాలనుకునే వాళ్లు మేం ముగ్గురం కలిసి ఉండకూడదని ఇలా కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. “మా కుటుంబం బాగుండొద్దు.. మేం విచ్ఛిన్నమైతేనే వాళ్లకు అధికారం వస్తుంది. నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదు. దీనిలో భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి. రేపటి నాడు ఇదే ప్రమాదం రామన్న (కేటీఆర్)కు, మీకూ పొంచి ఉంది. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునే కుట్రలోనే నన్ను బయటకు పంపించారు” అని కవిత వ్యాఖ్యానించారు.

### అవన్నీ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలా?

‘అక్రమ కేసులు పెట్టి తిహాడ్ జైలులో ఐదున్నర నెలలు ఉండి వచ్చాక గతేడాది నవంబర్ 23 నుంచి ప్రజాక్షేత్రంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని కవిత తెలిపారు. గురుకులాలు, బీసీ రిజర్వేషన్లు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం అందించాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేశామన్నారు. తెలంగాణ తల్లి స్వరూపాన్ని మార్చినపుడు గళమెత్తినట్లు చెప్పారు. బనకచర్ల, భద్రాచలం



సమీపంలోని ముంపు గ్రామాల అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించినట్లు కవిత తెలిపారు. సీఎం సొంత జిల్లాలో భూనిర్వాసితులకు అండగా ఉన్నామని చెప్పారు. 47 నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలను కలుపుకొని.. గులాబీ కండువాలతో అనేక ప్రజాసమస్యలపై మాట్లాడామన్నారు. ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయని ఆమె ప్రశ్నించారు. ఈ అంశంపై భారత రాష్ట్ర సమితి పెద్దలు పునరాలోచన చేయాలన్నారు.

### హరీశ్‌రావు, సంతోష్ ఇళ్లల్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా?

“కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీసీల అంశంపై మాట్లాడుతుంటే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నట్లు చిలువలు పలువలుగా ప్రచారం చేశారు. సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉన్నానని చెప్పాను. దానిలో తప్పేముంది? నా తండ్రి కేసీఆర్ చిటికెన వేలు పట్టుకుని ఓనమాలు నేర్చుకున్నా. ఆయన స్ఫూర్తితోనే సామాజిక తెలంగాణ అని మాట్లాడా. స్వతంత్ర భారతంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన గొప్ప నాయకుడు కేసీఆర్. చెప్పింది చెప్పినట్లు ఆయన చేశారు. ప్రతి కులాన్ని కాపాడుకునే ప్రయత్నం చేశారు. అది సామాజిక తెలంగాణ కాదా? నేనేమైనా తప్పు మాట్లాడానా? సామాజిక తెలంగాణ భారత రాష్ట్ర సమితికి అవసరం లేదా? భౌగోళిక తెలంగాణ వస్తే సరిపోతుందా?బంగారు తెలంగాణ అంటే హరీశ్‌రావు, సంతోష్ ఇళ్లల్లో బంగారం ఉంటే అవుతుందా?సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుంటేనే బంగారు తెలంగాణ అవుతుంది.

### రామన్నా.. బుజ్జగించి అడుగుతున్నా..

నేను రామన్న (కేటీఆర్)ను గడ్డం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని.. నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే.. మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా.. నాకైతే అనుమానమే. హరీశ్‌రావు, సంతోష్ గురించి ఆలోచించాలని కేసీఆర్‌కు బిడ్డగా చెబుతున్నా. తెలంగాణ ఉద్యమంలో మొదట్నుంచీ హరీశ్‌రావు లేరు. పార్టీ పెట్టిన 10 నెలల తర్వాత వచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు ఎప్పుడో లొంగిపోయారు. ఆయన్ను గమనించుకో రామన్న (కేటీఆర్). సీఎం రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఒకే విమానంలో ప్రయాణించారా? లేదా? చెప్పాలి. సంతోష్, హరీశ్‌రావు గ్యాంగ్‌లు భారత రాష్ట్ర సమితికి పట్టిన జలగలు. వాళ్లిద్దరూ మా మంచి కోరుకునే వారు కాదు. హరీశ్, సంతోష్ అవినీతి వల్లే కేసీఆర్‌కు సీబీఐ మరక అంటింది.

గతంలో పార్టీకి ఒక్క క్షణం చెడ్డపేరు రాగానే హరీశ్‌రావు వెళ్లి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని కలవలేదా? ఆయన ట్రబుల్ షూటర్ కాదు.. బబుల్ షూటర్. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపాతో మాట్లాడి రెండో అభ్యర్థిని పెట్టాలని హరీశ్ రావు ప్రతిపాదించారు. ఓ భాజపా ఎమ్మెల్యే నాకు ఫోన్ చేసి చెబితే కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లా. హరీశ్‌రావు ట్రబుల్ క్రియేట్ చేసి.. పరిష్కరించినట్లు నటిస్తారు. 2018 ఎన్నికల్లో 25 మంది ఎమ్మెల్యేలకు హరీశ్ రావు విడిగా డబ్బులు ఇచ్చారు. ఆ డబ్బు కాళేశ్వరం అవినీతిది కాదా? 2009లో కేటీఆర్‌ను ఓడించేందుకు నాడు డబ్బు పంపారు. 2007 నుంచి నేను రోడ్డుపైనే ఉన్నాను. కేసీఆర్ ఆరోగ్యాన్ని, పార్టీని కాపాడాలని కేటీఆర్‌ను కోరుతున్నాను. ఆరడుగుల బుల్లెట్ ఇవాళ నన్ను గాయపరిచింది.. రేపు ఎవరిని గాయపరుస్తుందో? హరీశ్‌రావు కారణంగానే ఈటల రాజేందర్, జగ్గారెడ్డి మొదలైన వారంతా పార్టీ నుంచి బయటకు వెళ్లారు. దుబ్బాక, హుజురాబాద్‌లో పార్టీ ఓటమికి ఆయనే కారణం. హరీశ్‌రావు నక్క జిత్తులను గమనించాలి.

కేసీఆర్ వెంట నీడలా ఉండే సంతోష్‌కు ధనదాహం ఎక్కువ. హరితహారం మాటున గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పేరిట నకిలీ కార్యక్రమం చేపట్టారు. నిజామాబాద్‌లో నా ఓటమితో ప్రారంభించి.. కామారెడ్డిలో కేసీఆర్ ఓటమి వరకు కుట్ర చేశారు. మాజీ ఎమ్మెల్యేల్లో చాలా మంది సంతోష్ బాధితులు ఉన్నారు. భారత రాష్ట్ర సమితి సాఫ్ట్‌వేర్ అయితే.. తెలంగాణ జాగృతి హార్డ్‌వేర్. పార్టీకి నా కంట్రిబ్యూషన్ లేదా? కేవలం హరీశ్ రావు, సంతోష్‌ది మాత్రమే ఉందా?మేకవన్నె పులులను పార్టీలో ఉంచుకుంటే ఎలా ఉంటుందో ఆలోచించుకోవాలి. కేసీఆర్ నిర్ణయాన్ని ప్రశ్నించలేను. మా కుటుంబంలో నలుగురికి ఫోన్ ట్యాపింగ్ నోటీసులు వచ్చాయి. కేటీఆర్‌కు సంబంధించిన వారి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. హరీశ్‌రావు, సంతోష్, శ్రవణ్‌లే ఫోన్ ట్యాపింగ్ చేయించారు. నేను ఏ పార్టీలోనూ చేరేది లేదు. ఇప్పుడు బాధలో ఉన్నా. రెండు రోజులు విశ్రాంతి తీసుకుంటా. ఆ తర్వాత అందరితో చర్చించి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటా. నేను ప్రజల వద్దకే వెళ్తా”అని కవిత అన్నారు.

# పునరుద్ధరణ సూక్ష్మ అర్థశాస్త్రం. తయారీలో.డాక్టర్ మీనయ్య.సేవలు అమోఘం.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య ప్రశంస.

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్**

జగిత్యాల జిల్లా మెట్టుపల్లి డిగ్రీ కాలేజ్ బీ ఏ కోర్సులో 2025-2026 విద్యా సంవత్సరం ప్రథమ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం పునరుద్ధరణ సూక్ష్మ అర్థశాస్త్రం. రివైజ్డ్ మైక్రో ఎకనామిక్స్. పుస్తకాన్ని తెలుగు ఇంగ్లీష్ మీడియంలలో చక్కగా తయారు చేసిన నల్గొండ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షులు, రిటైర్డ్ ఎకనామిక్స్ ఉపన్యాసకులు డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య సేవలు అమోఘమని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య ప్రశంసించారు.జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లో బుధవారం పునరుద్ధరణ సిలబస్ ప్రకారము సూక్ష్మ అర్థశాస్త్రం-ఇంగ్లీష్ మీడియంకు సంబంధించిన మెటీరియల్ బుక్ ను కళాశాల సిబ్బంది మరియు స్థానిక కళాశాలల అర్థశాస్త్రం ఉపన్యాసకులు కలిసి సంయుక్తంగా ఆవిష్కరించారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, నల్లగొండ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షులు మరియు రివైజ్డ్ మైక్రో ఎకనామిక్స్. పునరుద్ధరణ సూక్ష్మ అర్థశాస్త్రం. బుక్ చీఫ్



ఎడిటర్ డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య చేసిన సేవలు అమోఘమని, భవిష్యత్తులో విద్యార్థులకు మరింత సులభంగా అర్థమయ్యే రీతిలో అర్థశాస్త్రం మెటీరియల్ ను రూపొందించాలని ఆయన సూచించారు.అర్థశాస్త్రాన్ని సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించి ఎంతో మంది విద్యార్థులకు మీనయ్య ఆదర్శంగా నిలిచాడని ఆయన కొనియాడారు. నల్గొండ ఎకనామిక్స్ ఫోరంలో తెలంగాణ రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలకు చెందిన అర్థశాస్త్రం ఆచార్యులు, సహాయ ఆచార్యులు,ఉపన్యాసకులు తదితరులను ఆయన సభ్యులుగా చేర్పించారని,అందుకు ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు.అర్థ శాస్త్రాన్ని అభివృద్ధి పరచడంలో మీనయ్య చేస్తున్న సేవలను ప్రత్యేకంగా అభినందించారు. పునరుద్ధరణ సూక్ష్మ అర్థశాస్త్రానికి సబ్ ఎడిటర్లుగా టి.భాస్కర్ రెడ్డి,షేక్ సుల్తానాలు వ్యవహరించడంతో పాటు అర్థశాస్త్ర నిపుణులు డాక్టర్ పద్మ, డాక్టర్ ఇందిరా నైనాదేవి, డాక్టర్ అక్కెనపల్లి దీపిక, డాక్టర్ దుబ్బ రంజిత్ , టీ.సవితలు కలిసి పుస్తకాన్ని ఎంతో తీర్చిదిద్దారని, అందుకు నల్గొండ ఎకనామిక్స్ ఫోరం సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అర్థశాస్త్రాన్ని రూపొందించాలని నల్గొండ ఎకనామిక్స్ ఫోరంకు ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య విజ్ఞప్తి చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న మాట్లాడుతూ,ప్రస్తుత పరిస్థితుల్లో డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య సేవలు అర్థశాస్త్రం విద్యార్థులకు ఎంతో అవసరమని, అందువల్ల ఆయన అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల కామర్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఏ.మనోజ్ కుమార్ , ముఖ్య అతిథులుగా జ్ఞానోదయ, సాహితీ డిగ్రీ కళాశాలల అర్థశాస్త్రం ఉపన్యాసకులు రాజ్ కుమార్, సత్యంలు పాల్గొనగా, బోధనా సిబ్బంది అంజయ్య, శ్రీకాంత్, దశరథం బోధనేతర సిబ్బంది శ్రీనివాస్,బాబు,లింగం తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని పూజలో బీసీ నాయకులు

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 04**

పోతిరెడ్డి పేట గ్రామంలోని పోచమ్మ వాడలో శ్రీ పోచమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపాన్ని తెలంగాణ బీసీ సిటిజన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ సందర్శించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ పోతిరెడ్డి పేట గ్రామంలో ప్రజలందరూ గత వారం రోజుల నుండి గణనాధుని పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజల పూజాఫలము ఫలించి ఆ గణనాధుని దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఎలాంటి విఘ్నాలు లేకుండా ఆయురారోగ్యములతో సుఖశాంతులతో జీవించినట్లు చూడాలని ఆది దైవాన్ని వేడుకున్నారు .పోతిరెడ్డి పేట గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ అష్టైశ్వర్యములతో సౌభాగ్యవంతంగా వర్ధిల్లాలని ఆకాంక్షించినారు . కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చందుపట్ల



రాజేందర్, మంతెన సురేందర్, మామిడి రమేష్, కంకణాల విష్ణు ,కంకణాల వినయ్, కె విష్ణు ,గాజుల కుమారస్వామి,ఎలుక పెల్లి నవీన్ ,ఎలకపల్లి మనీ, ఎం కృష్ణ ,డి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు పెద్ద పాపయ్య పల్లె లో హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లి గ్రామ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నవంటి గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ సంగెం సత్యనారాయణ -తిరుమల దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి



గణనాథుని దర్శించుకుని విశేష పూజలు చేసినారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ మాట్లాడుతూ ఆ గణనాధుని కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని సంతోషకరమైన జీవితం గడపాలని ఆ గణనాధుని వేడుకుంటూ ఎల్లప్పుడూ గణనాధుని సేవలో పద్మశాలీలు ముందు వరుసలో ఉంటారని తెలియజేశారు..

# మార్నింగ్ వాక్ లో భాగంగా ప్రజల్లో మమేకమై పలకరిస్తూ సమస్యలు పై అరాతిస్తు ఖానాపూర్ ఎమ్మెల్యే

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 04**

ఖానాపూర్:- క్యాంప్ ఆఫీస్ నుంచి మార్నింగ్ వాక్ లో భాగంగా సుర్జాపూర్ కొత్తవాడ మేడంపెల్లి గ్రామాలలో ప్రజలతో మమేకమై పలకరిస్తూ సమస్యలు ఆరాధిస్తూ, రైతాంగ జీవన ఆధారమైన సదర్ మట్ కెనాల్ ఆయకట్టును సందర్శించి అక్కడి గోదావరి నీటిలోనే ముఖం కడుక్కొని కెనాల్ వరదకు కట్టిన జాలర్ల జాలితెర లో చేపలు పడ్డాయని పరిశీలించి ఆశ్చర్యపరిచిన



ప్రజలమనిషి. ఆదివాసి పోరు బిడ్డ ఎమ్మెల్యే బొజ్జు పటేల్. మంగళవారం అంతా మండలంలోని గ్రామాలన్నీ తిరిగి వరద పరిస్థితులు పంట నష్టాలను తెలుసుకొని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఖానాపూర్ పట్టణంలోని పలు విగ్నేశ్వర మండపాలను దర్శించి రాత్రి క్యాంప్ ఆఫీస్ లో బసచేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. బుధవారం వేకువజామునే లేసి మళ్లీ గ్రామాల బాట పట్టి ప్రజలు అవాక్కయ్యేలా సామాన్యుడిలా ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే తీరును ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సైతం పరిశీలించడం జరిగింది. ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ జంగిల్ శంకర్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బస్వాపురం ఉసిల్ల వాగుపైన హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలి

- **సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్**

**యాదాద్రి భువనగిరి జిల్లా**

**(సెప్టెంబర్.03) జనసముద్రం న్యూస్**

భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలోని ఉసిల్ల వాగు పైనుండి ప్రయాణికులు రాకపోకలు కొనసాగించడానికి హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం రోజున సిపిఎం బస్వాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఉసిల్ల వాగు పై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని కాల్వపైన ఉన్న చిన్న బ్రిడ్జి పైన నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ్మా పాల్గొని మాట్లాడుతూ బస్వాపురం గ్రామంతో పాటు ముత్తిరెడ్డిగూడెం, దాతర్ పల్లిగంగసానిపల్లి, జంగంపల్లి, రాళ్లజనగాం గ్రామాలకు సంబంధించిన వందలాదిమంది ప్రజలు, వెహికల్స్ నిత్యము జిల్లా కేంద్రమైన భువనగిరితో పాటు,వివిధ ప్రాంతాలకు ఈ రోడ్డు వెంటా ప్రయాణం కొనసాగిస్తున్నారని తెలిపారు. బస్వాపురం ప్రభుత్వ పాఠశాలకు గ్రామ విద్యార్థులతోపాటు హుస్నాబాద్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ,ముంపు గ్రామమైన



తిమ్మాపురానికి సంబంధించి అనేకమంది విద్యార్థులు కూడా ఆ రోడ్డులోని ఆవాగు దాటి స్కూలుకు వస్తారని తెలిపారు.వందలాది మంది విద్యార్థులు పై చదువుల కోసం,ఉపాధి కోసం అనేక మంది కార్మికులు, వృత్తిదారులు, పాల, కూరగాయల రైతులు నిత్యము భువనగిరి పట్టణానికి రాకపోకలు కొనసాగిస్తారని, వీరందరూ కూడా చిన్నపాటి వర్షం పడిన, బస్వాపురం ప్రాజెక్టు నుండి ముత్తిరెడ్డిగూడెం, రాయగిరి చెరువులోకి కాల్వవ నుండి నీళ్లు వదిలన ఆ వాగు వంతన దాటే పరిస్థితి ఉండదని అన్నారు.వర్షాలు వచ్చినప్పుడు చుట్టూ 15,20 కిలోమీటర్లు తిరిగి ప్రయాణం కొనసాగించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వెలిబుచ్చారు.వాగు వచ్చినప్పుడు దానిని దాటుచుండగా అనేక మంది ప్రమాదాలకు గురవుతున్నారని, వాగు అవతల భాగంలో పంట పొలాలు ఉన్న రైతులు,పాడి రైతులు కూడ ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉసిల్ల వాగుపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని తెలిపారు.హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ విషయం గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాటలతో కాలయాపన చేసిందని,ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వమన్న బాధ్యత తీసుకొని బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని,లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్,మండల కమిటీ సభ్యులు మద్యపురం బాల్ నరసింహ,శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్,నాయకులు నరాల చంద్రయ్య,యం.డి బాబు,చిక్కుల రాజు,నరాల కొమరయ్య,దుర్గపతి శ్రీను,చిక్క మహేష్,ఎలగల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# దొంగ చేతికి తాళాలిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ కరీంనగర్, సెప్టెంబర్ 04**



కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై సీబీఐ వేయాలని తొలుత డిమాండ్ చేసింది తామేనని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అయితే తమ డిమాండ్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల కాలయాపన చేశారని మండిపడ్డారు. బుధవారం కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ ఎలా చేస్తుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్ చేతిలో పెట్టి.. సీబీఐతో విచారణా అని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఘోష్ కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్‌కు ఇచ్చి.. దొంగ చేతికి సీఎం రేవంత్ రెడ్డి తాళాలు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేశారు..

# అటెండర్ భాస్కర్ మృతి బాధాకరం తాహాసిల్దార్ రాళ్ళ బండి రాంబాబుగారు

**జన సముద్రం న్యూస్ మధిర**





మధిర మండలం దెందుకూరు గ్రామ వాస్తవ్యులు పగిడిపల్లి భాస్కరరావు మధిరరెవిన్యూ డిపార్ట్మెంట్ లో అటెండర్ గా విధులు నిర్వహిస్తు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు తెల్లవారుజామున మృతిచెందగా వారి మృతదేహానికి నివాళులర్పించి వాళ్ళ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు గారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాను ప్రసాద్ శిరీష మరియు జూనియర్ అసిస్టెంట్ గోపాల్ మానస సరిత సుజాత వాసు, షరీఫ్ మరియు వారి కుటుంబ సభ్యులుపాల్గొన్నారు

# వంగవీటి మంగతాయారు గారి చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**జన సముద్రం న్యూస్ మధిర**



కాంగ్రెస్ నాయకులు వంగవీటి రాజశేఖర్ గారి తల్లి వంగవీటి మంగతాయారు గారు మరణించగా ఈరోజు వారికి దశదినకర్మకు కాంగ్రెస్ నాయకులు మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మధిర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, కాంగ్రెస్ యూత్ నాయకులు వంశీకృష్ణ నిడమానూరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, రాజేంద్ర, వనమా విశ్వేశ్వరరావు, వనమా కిరణ్ కుమార్, దుంప వెంకటేశ్వర రెడ్డి, చక్రి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని వంగవీటి మంగతాయారు చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.

# జిలుగుమాడు లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదానం కార్యక్రమం

- **అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఐ. డీ.రమేష్,**
- **మరియు మధిర కాంగ్రెస్ నాయకులు**

**జన సముద్రం న్యూస్ మధిర :**





మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యన్నం. కోటేశ్వరరావు- రజిని గారి దంపతుల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మధిర సీఐ.డి.రమేష్,మరియు మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పట్టణ కమిటీ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా ప్రారంభించారు. ఘనంగా జరిగిన ఈ మహా అన్నదాన కార్యక్రమంలో గ్రామంలోని సుమారు 1500 మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరువీధుల వెంకటేశ్వరరావు గారు, సీనియర్ టిడిపి నాయకులు రావురి రంగరావు గారు, యూత్ కాంగ్రెస్ నాయకులు దోర్నాల వెంకటరవి, కమిటీ సభ్యులు కంచర్ల శీను , వీరంశెట్టి సీతారామయ్య, చెన్నం శెట్టి నరేష్, తదితర కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో వినాయకునికి 108 నైవేద్యాలు.

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్**



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకునికి 108 నైవేద్యాలతో సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, వినాయకుని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే సంవత్సరం వినాయక నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. మహిళలందరూ 108 నైవేద్యాలతో వినాయకుని సమర్పించి, వారి కోరికలను తీర్చమని వేడుకున్నారు. కార్యక్రమంలో గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, గజ్జల శంకర్, గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, కరెంటు విజయ్, ముల్క గంగాధర్, కార్తీక్, అర్చకులు శివ, అధిక సంఖ్యలో మహిళా భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిపై మాట్లాడే అర్హత కమల్ రాజ్ కు లేదు నుండి కిందిస్థాయి పై స్థాయి వరకు కమిషన్ల మీద బతికిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది

- కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల రూపాయల అవినీతి జరిగిందని మీ నాయకుడి కూతురే చెబుతుంది
- వార్డు మెంబర్ కి కూడా పనికిరాని కమల్ రాజ్ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని విమర్శించే స్థాయి నీకు లేదు

జనసముద్రంన్యూస్ మధిర

ఈరోజు మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూ కమల్ రాజు గారికి భట్టి గారిని విమర్శించే అర్హత ఉందా కెసిఆర్, కేటీఆర్ లకే భట్టి విక్రమార్క గురించి మాట్లాడే అర్హత లేదని ప్రజలు అనుకుంటుంటే, కమల్ రాజ్ మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది. కమిషన్లకు కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ పార్టీ. కింద స్థాయి నుండి పై స్థాయి దాకా కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు వద్ద నుండి కిందిస్థాయి కమల్ రాజు వరకు కమిషన్ల మీద బతికిన చరిత్ర మీది.. మీరు కమిషన్ల గురించి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారిని విమర్శించడం హాస్యాస్పదంగా ఉంది. పది సంవత్సరాలు మీరు అధికారంలో ఉన్నారు మధిర నియోజకవర్గంలో ఒక పని చేశామని చెప్పుకోవటానికి మీ దగ్గర ఏముంది. 600 కోట్లతో మొన్న శంకుస్థాపన చేశారు అంటున్నారు, దుమ్ముగూడెం ప్రాజెక్టు, శ్రీరామ ప్రాజెక్టు మేమే కట్టామంటున్నారు, రాజశేఖర్ రెడ్డి గారు, కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో స్థలం సేకరిస్తే తరువాత పది సంవత్సరాలు పాలించిన మీరు దాని కాలువలు



నిర్మించలేకపోయారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలలోనే నిధులు మంజూరు చేసి కాలువలను నిర్మించి పాలేరు, వైరా చెరువుల్ని నీటితో నింపడం జరిగింది, వైరా చెరువులో మిగులుగా ఉన్న నీరు వృధాగా పోకుండా వంగవీడు వద్ద ఎత్తిపోతల పథకం కట్టి మధిర, ఎరుపాలెం మండలాలకు రైతులకు సాగునీరు అందించాలని చూస్తుంటే, రైతులు ఎక్కడ బాగుపడతారో అని మీ బిఆర్ఎస్ పార్టీ దురుద్దేశంతో భట్టి విక్రమార్క గారి మీద నిందలు వేస్తున్నారు. నాటకాలు ఆడటం భట్టి విక్రమార్క గారికి చేతకాదు ఎలక్షన్ల ముందు దొంగ ఏడుపు ఏడుస్తూ నాకు సీట్ ఇచ్చారు కానీ డబ్బులేనంటున్నారు, నేను గెలవనంటున్నారు అని ఏడుచుకుంటూ నాటకాలు ఆడినట్టు కాదు రాజకీయం అంటే. నీళ్లు ఇస్తాం నిధులు ఇస్తాం అని అనేక బూటకపు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారు. బోనకల్, మధిర మండల రైతులకు వ్యవసాయం కోసం జాలిమూడి ప్రాజెక్టును నిర్మిస్తే అది ఎక్కడ భట్టి గారికి మంచి పేరు వస్తుందో అని కాలువలు తవ్వకుండా కుట్రలు చేసింది మీరు.. ప్రాజెక్టులు కట్టకపోగా కట్టిన ఒక్క ప్రాజెక్టు అవినీతిమయంగా ఉంది కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద మీరే అసెంబ్లీలో చర్చించండి అని మీరే కోరి, కమిషన్ వేసి అసెంబ్లీలో ప్రవేశ పెడుతుంటే మళ్ళీ మీరే ఏడుపులు మొదలుపెట్టారు మీరే సిబిఐ కి ఇవ్వమంటారు సిబిఐ కి ఇస్తే ఆపమని కోర్ట్ కి వెళ్లారు మీ నాయకుడి కూతురే బహిరంగంగా చెప్పింది లక్ష కోట్ల రూపాయల అవినీతి కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిందని.. 6 గ్యారంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చాలా వరకు అమలు చేయడం జరిగింది, కానీ పది సంవత్సరాల్లో మీరేం చేశారు మీరు ఇచ్చిన వాగ్దానాలు చేశారు లక్ష రూపాయలు రైతుకు రుణమాఫీ చేయలేకపోయారు, పది సంవత్సరాలు అధికారంలో ఉండి పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వలేకపోయారు, ఆరోగ్యశ్రీ ఇవ్వలేకపోయారు, దళితులకు మూడెకరాలు ఇస్తానని పూటకపు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన వెంటనే వాగ్దానాలు తుంగలో తొక్కిన ఘనత మీ బిఆర్ఎస్ పార్టీది కాదా పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం దొంగల దోపిడీ చేసి రాష్ట్రాన్ని దోచుకుని తిన్నది. మధిర నియోజకవర్గాన్ని 10 సంవత్సరాల్లో మీరు చెయ్యని అభివృద్ధి కేవలం 18 నెలలలో అభివృద్ధి చేసిన ఘనత మల్లు భట్టి విక్రమార్క గారిది అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ అనేది ఒక పెద్ద ప్రాజెక్టు పనులు జరిగేటప్పుడు కొద్దిగా ఇబ్బంది కలుగుతున్న మాట నిజమే కానీ పనులు పూర్తి అయిన తర్వాత మధిర పట్టణంలో దుర్గంధం అనేది కనిపించదు, మీరు మిషన్ భగీరథ పైప్లైన్లు వేయటానికి తవ్వినప్పుడు ప్రజలు ఇబ్బంది పడలేదా మధిర ను నాశనం చేసినప్పుడు మీకు తెలియదా.. యూరియా ఇవ్వాల్సింది కేంద్రం దానికి కేంద్రాన్ని అడగటం మీ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు చేతకాదు రాష్ట్ర ప్రభుత్వానికి రుద్దుతున్నారు సామాన్యులకు ఏది అవసరమో అది కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది పేదవాడికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి పేదవాళ్ళ ఆత్మగౌరవం నిలబెడుతుంది మీరు ఏమి చేయకుండా విమర్శించటం మీ తెలివి తక్కువ తనానికి నిదర్శనం అన్నారు... ఈ సమావేశంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ కాంగ్రెస్ నాయకులు పత్తిపరపు సంగయ్య, ఆవుల శీను, దూదేకుల జానీ మొదలవారు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా

(సెప్టెంబర్.03) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల పరిధిలోని జైనపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.24000/- వేల రూపాయల చెక్కు లబ్ధిదారులు ఏలిజర్ల శ్యామల భర్త రాజు కు జైనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెజ్జంకి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దూడల మధు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం ఏర్పాటు చేయాలి

- టీజేయు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్



యాదాద్రి భువనగిరి జిల్లా

(సెప్టెంబర్.03)

జనసముద్రం న్యూస్

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించి,నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అన్నారు.బుధవారం రోజున ఎస్వి కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి జిల్లా కేంద్రంలో వార్త సేకరణలో భాగంగా పనిచేస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం లేక ఇబ్బందులు పడుతున్నారని,కనీస మౌలిక వసతులు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.పలు రాజకీయ పార్టీలతో పాటు విద్యార్థి,యువజన,కార్మిక,కర్షక,ప్రజా సంఘాలు,ఉద్యోగ,నిరుద్యోగ సంఘాలు మహిళ సంఘాల నాయకులు నిర్వహించే ప్రెస్ వేదిక లేకపోవడంతో,ప్రజా సమస్యలను నిర్భయంగా చెప్పడానికి ప్రెస్ క్లబ్ ఎంతో అవసరమని అన్నారు.తక్షణమే ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి ప్రభుత్వం జిల్లా కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ భవనానికి శ్రీకారం చుట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్న బత్తిని మత్యాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సిరియల్,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్,జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్,బూడిద బలరాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పూజలు

- విగ్రహ దాత శ్రీనివాస్ కి బిజెపి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ శాలువాతో సన్మానం



జన సముద్రం న్యూస్ : సెప్టెంబర్ 3 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల. సందర్భంగా తూముల వాడ గణేష్ యూత్ ఆహ్వానం మేరకు బుధవారం రోజు లహరి రియల్ ఎస్టేట్ శ్రీనివాస్ వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసినారు. విగ్రహ దాత శ్రీనివాస్ కి బిజెపి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ శాలువాతో సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో ఆకుల జలపతి ఆకుల కిషణ్ తూముల రాజశేఖర్ రాజు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# గణనాధుల నిమజ్జనం ఘనంగా జరుపుకోవాలి..

- పండుగ వాతావరణంలో నిమజ్జనం ప్రశాంతంగా జరగాలి...
- జిల్లాలో ఈనెల 5వతేదీన వినాయకనిమజ్జనాలు...
- నిమిజ్జన కార్యక్రమం భక్తిప్రపత్తులతో నిర్వహించాలి...
- నిరంతర పోలీస్ నిఘా ఉంటుంది.., నిబంధనలు అతిక్రమించరాదు...
- పరస్పర సహకారంతో శోభాయాత్రలు నిర్వహించి, గణపయ్యకు జిల్లావ్యాప్తంగా ఘనమైన వీడ్కోలు పలుకుదాం....
- -మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3

మహబూబాబాద్ జిల్లా లో వినాయకచవితి నుంచి నేటిదాకా మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా, ఘనంగా గణపతి నవరాత్రి వేడుకలు కొనసాగుతున్నాయని, ఈనెల 5వతేదీన నిర్వహించనున్న నిమజ్జనం కార్యక్రమాన్ని కూడా ఘనంగా, మరింత ప్రశాంతంగా భక్తిపూర్వక వాతావరణంలో నిర్వహించుకుందామని, గణపయ్యకు ఘనమైన వీడ్కోలు పలుకుదామని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్



కేకన్ జిల్లా ప్రజలకు, వినాయకమండప నిర్వాహకులకు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వినాయక నిమజ్జనోత్సవం జరిగే నిజాం చెరువును జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్, ఐపిఎస్.. సందర్శించారు. అక్కడ పరిస్థితులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై పలుసూచనలు చేసారు. అనంతరం నర్సంపేట బైపాస్ సెంటర్లో ఉన్న గణేష్ మండపాన్ని సందర్శించి మండపంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు, పాయింట్ బుక్ భద్రత చర్యలను ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ పరిశీలించారు, మండప నిర్వాహకులు ఎస్పి ని శాలువాతో సన్మానించారు మహబూబాబాద్ జిల్లాలో ఈనెల 5 వ తేదీన శుక్రవారం వినాయక నిమజ్జన కార్యక్రమం జరుగుతుందని, ఇందుకుగాను పోలీసు యంత్రాంగం పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. చవితి ఉత్సవాలను ఎంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారో..., మండప నిర్వాహకులు నిమజ్జనం కూడా అంతే ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు నిమజ్జనోత్సవ శోభాయాత్ర ల పైన లినిరంతర పోలీస్ నిఘా ఉంటుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలు అతిక్రమించరాదని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ తెలిపారు. నిమజ్జనం జరిగే ప్రాంతానికి పోలీస్ లు సూచించిన మార్గంలో క్రమపద్ధతిలో వినాయక స్వాములను తీసుకురావాలని, నిమజ్జనం చూసేందుకు వచ్చే భక్తులకు కూడా ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా లైటింగ్, భారీ కేడింగ్, తాగునీరు తదితర ఏర్పాట్ల చేయాలని సంబంధిత అధికారులకు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలు జారీ చేసారు. నిమజ్జన ప్రాంతాలలో అవసరానికి తగినట్లుగా క్రైన్ లు, గజఈతగాళ్ళు, సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిమజ్జన ప్రాంతాలలో ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులు సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నమని, ప్రజలు, మండపాల నిర్వాహకులు కూడా సంపూర్ణ సహకారాన్ని అందించాలని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కోరారు. అందరం కలిసి ఆనందోత్సాహాలతో గంగమ్మ ఒడికి గణపయ్యను పంపించే వేడుకను ఘనంగా నిర్వహిద్దామని, మహబూబాబాద్ జిల్లా ప్రజలందరినీ చల్లంగా చూడమని నిండుమనసుతో ప్రార్థించి ప్రశాంతంగా, ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా నిమజ్జనోత్సవాలను నిర్వహించుకుందామని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ప్రజలను ఈ.. సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారి వెంట మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, టౌన్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, ఎస్ఐ ప్రశాంత్ మరియు సిబ్బంది .

# అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేటు జూనియర్ కళాశాలలోని విద్యార్థులందరి ఆధార్ వివరాలు నవీకరించు కోవాలని

- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మదార్ గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్

సెప్టెంబర్ 3



మహబూబాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేటు జూనియర్ కళాశాలలోని విద్యార్థులందరి ఆధార్ వివరాలు నవీకరించు కోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మదార్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ బోర్డు ఆదేశానుసారం విద్యార్థులు వేలిముద్రలు, జన్మతేదీ అన్ని వివరాలను కళాశాలలోనే నవీకరించుకోవాలని తెలిపారు. ఆధార్ నవీకరణకు గాను మహబూబాబాద్ జిల్లాలోని కళాశాలల యాజమాన్యాలు "బాట్రానిక్స్ "ఏజెన్సీ ఇన్చార్జి మారోజు నవత సెల్ నెంబర్ 8500040480 ని సంప్రదించాలని సూచించారు. ఇంటర్ విద్యార్థులు ఆధార్,అపార్ తదితర వివరాలను నవీకరించాలని యూ డైస్ పోర్టల్లో విద్యార్థులు పెన్/అపార్ తదితర వివరాలను పూర్తి చేయడం తప్పనిసరి అని తెలిపారు. జిల్లాలోని 68 కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులు తప్పనిసరిగా నవీకరించుకోవాలని మరియు వారికి సహకరించాలని శాఖ లో అందుకు తగిన ధృవీకరణ పత్రములు ఆధార్ కార్డు లు ఏర్పాటు చేయవలసినదిగా సంబంధిత కళాశాల యాజమాన్యాలు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

# గణేష్ నిమజ్జనాలు సాఫీగా సాగేలా ప్రతీ ఒక్కరు సహకరించాలి

- బి టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ (సెప్టెంబర్ 3)

మహబూబాబాద్ టౌన్ గణేష్ నవరాత్రుల సందర్భంగాపరిధిలోని బీసీ కాలనీ, బాలాజీ హిల్స్ (పోలీస్ కాలనీ), మిట్టీ కాలనీ, లెనిన్ నగర్ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి , టౌన్ ఎస్ ఐ లు టీ. ప్రశాంత్ బాబు, కె. శివ మరియు బ్లూ-కోట్స్ సిబ్బందితో దర్శించి,



గణేష్ మండప నిర్వాహకులు మరియు కాలనీ వాసులతో సి ఐ మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో నవరాత్రులు ముగించుకొని నిమజ్జనానికి వెళ్ళేవారు ఊరేగింపు సమయానికి ప్రారంభించు కోవాలని సంయమనం పాటిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనాలు నిర్వహించుకోవాలని సూచిస్తూ, డి జె లకు అనుమతి లేదని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపుతూ, నేరాల నియంత్రణకై కాలనీల్లో తప్పనిసరిగా సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని స్థానిక ప్రజలకు మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి సూచించారు .

# జగిత్యాల జిల్లా ధర్మపురి లోని వ్యవసాయ మండల డివిజన్ కార్యాలయం దారిలో మురికి నీరు ఇబ్బంది.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి






ఇంతటి ధవుర్భాగ్య పరిస్థితి ఇంకా ఎన్నాళ్ళు చూడడటం జరుగుతుందో మరీ అని రైతు రాష్ట్ర నాయకులు'వేముల విక్రమ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా లోని ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న వ్యవసాయ మండల అధికారి కార్యలయం డివిజన్ అధికారి కార్యాలయం కు వెళ్లే సందర్భంలో కలుగుతున్న మురుగునీటి మడుగు వలన కలుగుతున్న ఇక్కట్లను పరిశీలించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు అటూ అధికారులు సిబ్బంది రైతులు ఎన్నో ఏళ్లుగా తీవ్రాతి తీవ్ర ఇక్కట్లు పడుతున్న సమస్య పరిష్కరించే నాధుడే కారువయ్యాడు అని ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికయినా ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రతిపాదికన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు లేని పక్షంలో తగిన కార్యాచరణ చేపడుతామని వెల్లడించారు కార్యక్రమంలో శ్రీవినాయక రైతు మిత్ర సంఘము, కోసునూర్ పల్లె కార్యదర్శి బుక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కమిటి స్థానిక సంస్థల ఎన్నికలలో బూర్జువా,భూస్వామ్య దోపిడీ వర్గ శత్రువులను ఓడించండి..

- విప్లవ,
- ప్రజాస్వామిక,అభ్యుదయ శక్తులను గెలిపించండి...

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 3**

మహబూబాబాద్ జిల్లా లో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. గ్రామీణ ప్రాంతాలు కేంద్రాలుగా సాగే ఈఎన్నికల్లో యధావిధిగా భూస్వామ్య, పెత్తందారీ శక్తులు మళ్ళీ అధికారాన్ని చేపట్టటాగానికి సర్వశక్తులను ఒడ్డటానికి సిద్దమవుతున్నాయి.. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆరెఎస్, బీజేపి పార్టీలు తమ అభ్యర్థుల గెలుపుకోసం ధనం, మద్యం,



మాంసంతో ప్రజలను లోబరుచుకొనేందుకు మళ్లీ ముందుకొస్తున్నాయి. ఈ పార్టీలేవీ ప్రజాసమస్యలకు పరిష్కారం చూపక పోగా మరింత సంక్షోభంలోకి నెట్టేవే. పాలక వర్గ పార్టీలకు భిన్నంగా దున్నేవానికే భూమి కోసం గత ఐదారు దశాబ్దాలుగా కమ్యూనిస్టు విప్లవ సంస్థలు గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో ప్రధానంగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో దాదాపు 12లక్షల ఎకరాల పోడు భూములను ప్రజలకు పంపిణీ చేసిన చరిత్ర వుంది. ఆక్రమంలోనే సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆరు సార్లు ఎమ్మెల్యే స్థానాన్ని, ఆనేక సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకొని ప్రజానుకూలంగా,పేదల హక్కుల పరిరక్షణ నిరంతరం పోరాడింది. రాష్ట్రంలో జరగబోతున్న ఈ స్థానిక ఎన్నికల్లో విప్లవ ప్రజాస్వామిక శక్తులను గెలిపించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని బట్టు అంజయ్య భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈప్రెస్ మీట్ లో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు జేవీ చలపతిరావు, సాదినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,కే గోవర్ధన్,గౌని ఐలయ్య, మండల వెంకన్నలతో పాటు జిల్లా నాయకులు హెచ్ లింగ్యా,గుజ్జు దేవేందర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో ఎల్ ఓ సి అందజేత

- కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి సహకారంతో 2,25,000 ఎల్ ఓ సి అందజేయడం జరిగిందని భువనగిరి బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పేర్కొన్నారు. ఈ మేరకు భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 8వ వార్డు సీతా నగర్ కీ చెందిన తాటికాయల నర్సింగ్ రావు అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ స్థానిక ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో 2 లక్షల 25 వేల ఎల్వోసి చెక్కును మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి మరియు చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్ సభ్యుల చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నర్సింగ్ రావుకు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎల్ఓసికి సహకరించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి కీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఎల్లవేళల రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపే శివ కుమార్, ఉడత రమేష్, సిరిపంగ ప్రశాంత్, కూర నాగేందర్ తదితరులు పాల్గొన్నారు

# గణేశ్ నిమజ్జన నికి ఘనమైన ఏర్పాట్ల

- అధ్యక్షుడు శ్రీ శైలం

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



భువనగిరి పట్టణంలో ఈ నెల 5 న నవరాత్రులు ముగించుకుని నిమజ్జనానికి తరలి వస్తున్న గణనాథుల కు భువనగిరి చెరువు వద్ద భారీ ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు అన్ని శాఖల అధికారుల



సహకారంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా బారికేడ్లు లైటింగ్ క్రేన్లు మంచినీటి సౌకర్యలు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రత్నాపురం శ్రీ శైలం ఉత్సవకమిటీ గౌరవ సలహా దారులు సుర్వి శ్రీనివాస్ గౌడ్ దేవరకొండ నర్సింహా చారి కమిటీ సభ్యులు గీస కొండల్ నమోజు రాజు నాగరాజు తాడూరు రాజు కోటి రమేష్ పిట్టల బాలరాజు కృష్ణ చారి మహంకాళి సురేష్ బెల్లం కొండ చందు కానుగంటి ప్రేమ్ కుమార్ లతో కలసి చెరువు వద్ద పరిశీలించి తెలిపారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రైతులను ఆదుకోవాలి

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 4**

హుజూర్నగర్ సూర్యాపేట జిల్లా నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవికుమార్ ఈరోజు3-9-2025 నా హుజూర్ నగర్ ఎమ్మార్వో కార్యాలయం ముందు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సూపరిండెంట్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఆల్ ఇండియా ఎస్ కే యం పిలుపులో భాగంగా ఈరోజు ఈ కార్యక్రమం జరిగినది . ఈ కార్యక్రమం ఉద్దేశించి ఏ ఐ కె ఎస్ జాతీయ కౌన్సిల్ సభ్యులు కొప్పోజు సూర్యనారాయణ మరియు ఏఐకేఎస్ రాష్ట్ర నాయకులు పల్లె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత ఎక్కువగా ఉన్నందున సాగరాయకట్టు కింద వరి నాట్లు వేసి నెలరోజులైనా యూరియా అందక పైర్లు పెరగక పిలకలు పెట్టక వరి కుషించుకుపోతున్నది వెంటనే యూరియాను యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం అందించాలని వీరు కోరినారు అట్లాగే పోయిన వేసంగిలో ప్రభుత్వం కొన్నటువంటి ధాన్యానికి ఐకెపి బోనస్ రూపాయలు రైతుల ఖాతాలలో ఈనాటికీ జమ కాని సంఘటనలు వెంటనే రైతుల ఖాతాలలో బోనస్ రూపాయలను జమ చేయాలని అన్నారు కేంద్ర ప్రభుత్వము పత్తిపై 11% సుఖాన్ని రద్దు చేసే ఆగస్టు 19 వ తారీకు 2025 నాటి నోటిఫికేషన్ బే శరత్తుగా ఉపసంహరించుకోవాలి డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన సీటు ప్లస్





50% ఖర్చు సూత్రాన్ని ఉపయోగించి సేకరణకు చట్టపరమైన హామీతో లెక్కించి కింటాపత్తికి పదివేల 75 రూపాయలు జీతభత్యాల మద్దతు ధరను ప్రకటించాలి తగిన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు 2014 నుండి రైతు ఆత్మహత్యల వల్ల ప్రభావితమైన కుటుంబాలకు ప్రత్యేకంగా 25 లక్షల తగినంత పరిహారం పిల్లలకు పూర్తి విద్యా సహాయం జీవనోపాధి మద్దతు మరియు మరణించిన వారి రుణాలను పూర్తిగా మాఫీ చేయాలన్నారు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రైతులు కార్మికులు మరియు చిన్న రైతుల ప్రయోజనాలను కాపాడాలి 200 రోజుల పని మరియు ఆరు వందల వేతనంగా తప్పనిసరి చేయడం ఈ పథకాన్ని వ్యవసాయ ఉత్పత్తులతో అనుసంధానించి రైతుల ఉత్పత్తి ఖర్చులను తగ్గించుకోవచ్చును రైతుల ఎరువులు పురుగుమందులు మరియు వ్యవసాయం యంత్రాలు సహా ముఖ్యమైన వ్యవసాయ ఇన్పుట్ సబ్ సిడి పై పన్ను భారములను జిఎస్టి వెంటనే ఉపసమరించుకోవాలన్నారు ప్రస్తుతం భారీ వర్షం వర్షపాతం వరదలు మరియు కరువు వంటి విపత్కర ప్రకృతి వైపరీత్యాలు కారణంగా సంభవించిన భారీ నష్టాలకు పూర్తి న్యాయమైన పరిహారం అందించాలన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ జిల్లా సమితి సభ్యులు జడ శ్రీనివాస్ , ఎల్లావుల రమేష్ రైతు సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జక్కుల రమేష్ మామిడి నరసయ్య జిల్లా రైతు సంఘం నాయకులు దుగ్గి బ్రహ్మం మండల రైతు సంఘం అధ్యక్షుడు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి రైస్ సంఘం పట్టణ కార్యదర్శి పాశం వీరబాబు రైతు సంఘం మండల అధ్యక్షులు పోనుగుపాటి వాసుదేవరావు రైతు సంఘం నాయకులు కల్వకొలను సుధాకర్ గారు చిన్నం వీరమల్లు రేపాకుల వీరస్వామి తుమ్మకొమ్మయోన జక్కుల రమణ మామిడి వెంకయ్య చింతకాయల మల్లయ్య శీలం వెంక నా పంగ వెంకటి వట్టికూటి నాగేశ్వరరావు గణపారపు శ్రీను మునిని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.03) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల పరిధిలోని రాయరావుపేట్ గ్రామంలో ఇటీవల మరణించిన బొడుసు విజయ్ కుమార్ కి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.60,000/- వేల రూపాయల చెక్కును లబ్ధిదారుని కుటుంబానికి అందజేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో నాయకులు రంగోల్ల వంశీ ముదిరాజ్,కలకొండ జయప్రకాష్ గుప్తా,చినాల జంగయ్య యాదవ్,నాశబోయిన సాయి ముదిరాజ్,రంగోల్ల రాము ముదిరాజ్,చినాల రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5 వ తేదీన జీపీఓలకు నియామకపత్రాలు జారీ

- రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 3**

గ్రామ పరిపాలన అధికారులుగా ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ సూచించారు. హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని విసి హాల్ నుండి లిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం అమలులో



భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైటెక్స్ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా, భోజన సదుపాయాన్ని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అలాగే అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు.వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా కి సంబందించి 151 మంది గ్రామ పరిపాలనాధికారులుగా నియామక పత్రాలు తీసుకోనున్నారని... ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# వాజేడు, వెంకటాపురం మండలాల్లో మీసేవ సెంటర్ల ఆకస్మిక తనిఖీలు

**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, సెప్టెంబర్ 03:**



వాజేడు, వెంకటాపురం మండలాల్లోని పలు గ్రామాల మీసేవ సెంటర్లపై బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సామాజి దేవేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీసేవ సెంటర్లు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, ఈఎస్డీ గైడ్లైన్స్ ప్రకారం సర్వీసులు అందించాలని ఆయన సూచించారు. సెంటర్లలో సిటిజెన్ చార్టర్, భూభారతి ఫ్లెక్సీలు, మీసేవ లోగో, తహసీల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల నంబర్లు తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వాజేడు, వెంకటాపురం మండల కేంద్రాల్లో త్వరలోనే శాశ్వత ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. కళ్యాణలక్ష్మి, జనన%-%మరణ ధ్రువీకరణ పత్రాలు వంటి సర్వీసులను ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. తనిఖీల్లో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్, సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి.

- ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు.

**జనసముద్రం న్యూస్ 04 సెప్టెంబర్ 2025.**

ఎల్కతుర్తి మండలం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మసమాజ్ పార్టీ నాయకులు బొంకురి రాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రైతంగానికి యూరియా కేటాయింపులో కోత విధించడం యూరియా సరఫరాలో జాప్యం చేయడంపై ధర్మసమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు తీవ్రంగా విమర్శించారు తెలంగాణ రైతంగానికి జూన్ జూలై ఆగస్టు సెప్టెంబర్ మాసాలకు కేంద్ర ప్రభుత్వం అందించాల్సిన యూరియా కేటాయింపులు తక్కువ చేయడమే కాకుండా యూరియాలు సరైన సమయంలో సరఫరా చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వాన్ని ప్రదర్శించడం వలన రైతులు తీవ్ర పంట నష్టానికి గురవుతున్నారు




తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా పత్తి మక్కా వరి పంటలకు యూరియా వినియోగం ఎక్కువగా ఉండడం వలన సరైన సమయంలో పంటలకు యూరియా వెయ్యకపోతే పంట నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికే అప్పులు తెచ్చి పంటలు వేసిన అన్నదాతలు పంటకు యూరియా వేయాల్సిన సమయంలో అందకపోవడం మూలంగా వంటకు పూర్తిగా నష్టం వాటిల్లుతుందని రైతాంగం మనోవేదన గురవుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు యూరియా కారణంగా పంట నష్టం జరుగుతున్న రైతాంగాన్ని గుర్తించి ప్రభుత్వాలు వారికి నష్ట పరిహారం చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామన్నారు. దేశానికి వెన్నెముకైనా రైతన్నలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలబడి రైతుల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు తెలిపారు.

# వెలగని విద్యుత్ దీపాలు... పరిష్కరించిన మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి...

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3**



పట్టణంలోని బాలరాం నగర్ కాలనీ పరిధిలో ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన వీధిదీపాలు గత కొన్ని రోజులుగా వెలగకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీపాలు పనిచేయకపోవడంతో పలువురు ప్రమాదాల బారిన పడి గాయాల పాలయ్యారు. స్పందించిన మాజీ కౌన్సిలర్ తిరుమల శ్రీకాంత్ రెడ్డి సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అధికారుల తక్షణ చర్యలతో బుధవారం విద్యుత్ సిబ్బంది వైర్లను సరిచేసి వీధిదీపాలను వెలిగించారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి స్వయంగా పనులను పర్యవేక్షించారు. సమస్య పరిష్కారంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేసి, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాని యాదవ్ తో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.03) జనసముద్రం న్యూస్**



భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన వరిగంటి ఈశ్వరయ్య మరియు పల్లెపాటి రవి ల కుటుంబాలను పరామర్శించి మన ధైర్యం కల్పిస్తూ తనవంతు బాధ్యతగా ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.ర్యాకల శ్రీనివాస్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో వారి కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మృతుల కుటుంబ సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి మిషన్ పథకం మహిళా సంఘాలకు ద్వారా స్వయం ఉపాధి..





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
తెలంగాణ ప్రభుత్వం 'ఇందిరా మహిళా శక్తి మిషన్-2025' పథకం ద్వారా స్వయం సహాయక బృందాల (ఎస్ ఎస్ జి) మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పీఎంఈజీపి పథకం తో సంయుక్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. పట్టణ ప్రాంతాల్లో ( మెప్మా మిషన్ ఇమిటేషన్ ఆఫ్ పవర్ ఇన్ మున్సిపల్ ఏరియా ) వేర్వేరుగా ఉండేవి. ఈ పథకం కింద ఈ రెండు సంస్థల మహిళా సంఘాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి, పథకాలను సమానంగా అందిస్తారు. ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గల ఎమ్మార్వో ఆఫీస్ నందు అయితే ఈ రోజు మన భువనగిరి లో లబ్ధి పొందిన వారు ఉడుగుల దివ్య మరియు కె.సౌమ్య నిర్వహించనున్న సిఎస్సి సెంటర్ ప్రారంభించడం జరిగింది.ఈ కామన్ సర్వీస్ సెంటర్ ( సిఎస్సి) ద్వారా మహిళా సాధికారిక మరియు ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం కింద సబ్సిడీ రుణాలు అందించడం జరుగుతుంది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి అనే ఈ బృహత్తర కార్యక్రమంలో తెలంగాణలోని అన్ని పట్టణ ప్రాంతాలలో గల మహిళలు ఆర్థిక స్వాలంబనను సాధించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని కొనియాడారు. మహిళ లేనిదే మనుగడ లేదని తెలంగాణ మహిళలు . మహిళలు కుటుంబానికే పరిమితం కాకుండా వ్యాపార లావాదేవీలు ఉన్నప్పుడు అగ్రస్థానంలో నిలవాలని తమ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బోనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పి ఎం ఈ జిపి ప్రోగ్రాం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో మహిళ శక్తి కార్యక్రమం ద్వారా మరింత ఆర్థిక ప్రగతిని పెంపొందించుకోవాలని తెలియజేశారు.జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వ్యాపార విస్తరణను విస్తరించుకోవడానికి మెలకువలు నేర్చుకోవాలనీ సూచించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మన జిల్లాలో చాలామంది మహిళలకు ఉపాధి అవకాశాలతో పాటు ఆర్థిక పురోగతి లభిస్తుందని అన్నారు. నిరుపేదలుగా ఉన్నటువంటి మహిళలు ఆర్థికంగా బలపేతం కావాలని కోరారుఅందులో భాగంగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొనీ మహిళలు కుటుంబానికి ఆర్థిక భరోసా అంది ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, స్థానిక ఎమ్మార్వో, డి ఆర్ డి ఓ, బోనగిరి మున్సిపల్ కమిషనర్, మెప్మా పీడీ, ఏడిఎంసి మెప్మా టీం, ఆర్ పి లు తదితర విభాగాల మరియు మహిళలు పాల్గొన్నారు.

## ఈ నెల13 న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

- లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల కక్షీదారులు అంగీకార యోగ్యమైన ఖర్చు లేని సత్వర పరిష్కారం పొందవచ్చు
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3**



మహబూబాబాద్ జిల్లాలో రాజీమార్గంమే రాజమార్గమని,కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని,రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాల కక్షీదారులు అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చుని మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ పిలుపునిచ్చారు.ఈరోజు జిల్లా కోర్టు ఆవరణలో జిల్లాలోని అన్ని కోర్టుల న్యాయమూర్తులు, పోలీసు మరియు ఎక్సైజ్ అధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు. ఈ నెల13వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు.రాజీపడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ,టెలిఫోన్ రికవరీ కేసులు,విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ కేసులో, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు, పోలీస్ సిబ్బంది రాజీపడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ సీనియర్ సివిల్ జడ్జ్ శాలిని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, స్వాతి మురారి, తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జ్ ధీరజ్ కుమార్, మహబూబాబాద్ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణ తేజ్, అదనపు జిల్లా కలెక్టర్( రెవిన్యూ ) అనిల్ కుమార్ , ఎక్సైజ్ సూపరిండెంట్ కిరణ్ నాయక్,మహబూబాబాద్ మహబూబాబాద్ అడిషనల్ పోలీస్ సూపరిండెంట్ ఆఫ్ తిరుపతిరావు, జిల్లాకోర్టు ముఖ్య పరిపాలనాధికారి క్రాంతికుమార్, ఫోక్సో పి పి కొంపెల్లి వెంకటయ్య సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రవికుమార్, జిల్లా పరిధిలోని అన్ని సర్కిల్ల సిఐలు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఎక్సయిజ్ అధికారులు మరియు కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ఆరు గ్యారింటిలను అమలు చేయాలని బిజెపి ఒక్కరోజు నిరాహార దీక్ష



**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**
అమనగల్ పట్టణంలోని గాంధీ చౌక్ లో ఆరు గ్యారింటీలను బిజెపి ఒక నిరాహార దీక్షల్లో ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెలరేగుతూ మాజీ జడ్పిటిసి తెలంగాణ బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఖండే హరిప్రసాద్ మాట్లాడుతూ కల్వకుర్తి అన్ని గ్రామపంచాయితిలలో గ్రామపంచాయతీలో నిరహాదీక్షలు చేయడం జరిగింది. కాంగ్రెస్ గ్యారంటీల గారడి 6 అబద్దాలు%ొ% 66 మోసాలు తెలంగాణ రాష్ట్రంలో మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చి ఏడాది పాలనను పూర్తి చేసుకుంది. కాని నమ్మి ఓటేసిన ప్రజల జీవితాల్లో మార్పు రాలేదు. మార్పు సంగతి దేవుడెరుగు.. కాంగ్రెస్ పాలనలో ప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా మారింది. తెలంగాణ ప్రజలకు అనేక రకాల అబద్ధపు హామీలిచ్చి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండో వ సంవత్సరంలోనే విపరీతమైన అపకీర్తిని మూటగట్టుకుంది. 6 గ్యారంటీలను వంద రోజుల్లో పూర్తి చేస్తామని, వాటికి అనుబంధ హామీలు సంవత్సర కాలంలో పూర్తిచేస్తామని సోనియా గాంధీ సంతకంతో ఇంటింటా కరపత్రాలు పంచిన కాంగ్రెస్ పార్టీ.. ఏడాది పాలనలో 66 హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చకుండా దగా చేసింది. బీఆర్ఎస్ పార్టీ అరాచక పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు ఓటు వేసి తరిమికొట్టగా.. గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అదే పంథాను కొనసాగిస్తూ ప్రజావ్యతిరేక, అరాచక పాలనతో వేధిస్తోంది. ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, ప్రజాపాలన తీసుకొస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజావ్యతిరేక విధానాలను నిలదీస్తే అక్రమ అరెస్టులు, లాఠీచార్జీలు, నిర్బంధాలతో అణచివేస్తున్నది. భూసేకరణ పేరుతో రైతుల భూములు గుంజుకుంటోంది. మూసీ ప్రక్షాళన, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చివేస్తోంది. నియామక పరీక్షలు, ఉద్యోగాల కోసం నిరసన తెలిపిన వారిపై దాడులకు తెగబడుతోంది. రాష్ట్రంలో గురుకులాలు, సర్కారు బడుల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలతో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురై, నరక కూపాల్లా మారుతుంటే చలనం లేకుండా వ్యవహరిస్తున్నది. తెలంగాణ ప్రజలు 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనను మించిన కష్టాలు గత రెండు వ సంవత్సరం లో అనుభవిస్తున్నారు. అబద్ధపు హామీలు, గ్యారంటీల గారడీలతో తెలంగాణ ప్రజలను అనేక రకాలుగా దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు విజయోత్సవాల పేరిట మరిన్ని అబద్ధాల ప్రచారానికి తెరలేపుతోంది. డిసెంబరు 7న కాంగ్రెస్ రెండు సంవత్సరాలు పాలన పూర్తవుతున్న సందర్భంగా.. రేవంత్ సర్కారు వైఫల్యాలపై భారతీయ జనతా పార్టీ తెలంగాణ ప్రజల తరపున భారతీయ జనతా పార్టీ నాయకులు అడుగుతున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆమనగల్ మున్సిపాలిటీ బీజేపీ పార్టీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, జిల్లా కౌన్సిల్ నంబర్ చెక్కల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్స్ కృష్ణ యాదవ్, శ్రీకాంత్ సింగ్, కృష్ణా నాయక్, చెన్నకేశవులు, పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, ఎర్రోళ్లు మహేష్, నరేందర్ రాథోడ్,పార్టీ సీనియర్ లీడర్స్ పత్య నాయక్, మలక్తా వెంకటయ్య,జగన్ రెడ్డి, బాలు నాయక్, ప్రవీణ్ రెడ్డి, విష్ణు చారి,యాదయ్య, పారిష్ యాదవ్, పాండు, రాము నాయక్, సురేందర్, సంజ్యా నాయక్, సిద్దు, హరి, మేడిశెట్టి శ్రీధర్, సాయిబాబా బిజెపి పార్టీ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను మరిచి, అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం...

- నియోజకవర్గం వ్యాప్తంగా బిజెపి నిరసన దీక్షలు....
- బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు తల్లోజి ఆచారి..



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ లు,420 అబద్ధపు హామీలు ఇచ్చి, ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పై బుధవారం బిజెపి పార్టీ నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన దీక్షలు చేపట్టారు. పట్టణంలోని తెలంగాణ తల్లి, అమరవీరుల స్థూపం వద్ద పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షుడు బాబి దేవ్ అధ్యక్షతన నిర్వహించిన నిరసన దీక్షలకు ముఖ్య అతిథిగా బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజి ఆచారి పాల్గొని మాట్లాడుతూ వృద్ధులకు 2 పింఛన్ 4 వేలు చేస్తే, వికలాంగుల కు 6 పింఛను, ఇంట్లో ఇద్దరికీ పించెన్ అని, మహిళలకు 2,500 ఇస్తామంటూ ఇలా అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు వదిలిపెట్టి ప్రశక్తి లేదు అని అన్నారు. త్వరలో పెద్ద ఎత్తున పథకాలు అందని వారితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. ఎన్నికల సమయంల

## అత్యంత భక్తి ప్రప క్తులతో దివ్య క్షేత్రం భద్రాద్రి సీతా నిలయంలో జరిగిన శ్రీమన్నారాయ ణీయం పారాయణం.

- వందల సంఖ్యలో పారాయణ0లో పాల్గొన్న మహిళలు.





**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 3 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**
భాద్రపద శుద్ధ ఏకాదశి బుధవారం దివ్య క్షేత్రం భద్రాచలం లోఅస్మిన్న్ పరాత్మన్ నారాయ ణీయం సంస్థ వారి ఆధ్వర్యంలో భద్రాచలం సీతా నిలయంలో జరిగిన ఈ మహత్కార్యంలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 600 లమందికిపైగా మహిళలు శ్రీమన్నారాయణీయం లో పాల్గొని లోక కళ్యాణార్థం పారాయణం చేశారు. బుధవారం ఉదయం 6.30 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని విశిష్ట అతిథి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబర శాస్త్రి గారు జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీమన్నారాయ ణీయం యం గురించి ప్రసంగించి పారాయణవిశేషాలను తెలియజేశారు. నారాయణీయం రచయిత శ్రీ నారాయణ బట్టతిరి గారు వాత రోగగ్రస్తులై ఆ వ్యాధి ఎప్పటికీ తగ్గకపోవడంతో గురువాయూర్ లో శ్రీమన్నారాయణుని పాదపద్మాలను ఆశ్రయించి నారాయ ణీయం రచించి తద్వారా స్వామి వారిని అనేక విధాల అర్చించి, స్వామివారి అనుగ్రహంతోతన వ్యాధిని పోగొట్టుకున్నారని చిదంబర శాస్త్రి తెలియజేశారు. నారాయణీయం 10 36 శ్లోకాల పారాయణతో శ్రీమన్నారాయణా నుగ్రహంతో సమస్త కష్టాల నుండి విముక్తి పొంది మోక్షాన్ని పొందుతారని తెలిపారు. అత్యంత మహిమాన్వితమైన ఈ నారాయణీయం దివ్య క్షేత్రం భద్రాద్రిలో సీతారాముల సన్నిధిలో నిర్వహించడం అత్యంత విశేషమైనదని శాస్త్రి గారు తెలిపారు. శ్రీ బి.ఆర్ వేణుమాధవ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ మహత్కార్యంలో కార్యక్రమ నిర్వాహకురాలు, అధ్యాపకురాలు శ్రీమతి మద్ది. గాయత్రి విద్యారణ్య గారు, పాల్గొని 600 మంది కి పారాయణ విషయంలో మార్గదర్శనం చేశారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య క్షేత్రంలో బుధవారం, గురువారం జరుగుతున్న,అత్యంత మహోన్నతమైన ఈ దైవ కార్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, తమిళనాడు మొదలగు రాష్ట్రాల నుండి వందల సంఖ్యలో మహిళా భక్తులు పారాయణలో పాల్గొన్నారు. భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు, గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ, విశ్రాంత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ .పి. వై రామచంద్ర తదితరులు స్థానిక భక్తులు ఈ మహత్కార్యం లో పాల్గొన్నారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేయండి

- ఉపాధ్యాయుల సేవను వెల కట్టలేం
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్04**
విద్యా రంగంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని, అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తల్లి లాంటి వారని, వారు పిల్లలను ఆదరించి చక్కటి విద్యాబుద్ధులు నేర్పాలని అన్నారు.చాలా మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వస్తారని, వారికి సేవ చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. వేలాదిమంది భవిష్యత్తును సన్మార్గంలో నడిపే అవకాశం ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి పాఠశాలల్లో తమ పిల్లల విద్యా విషయాలను వివరించాలని, తద్వారా హాజరు శాతాన్ని మరింతగా పెంచుకోవచ్చని అన్నారు. ఉపాధ్యాయులు 100% పాఠశాలకు హాజరైతే విద్యార్థుల హాజరు కూడా అదే విధంగా నమోదవుతుందని అన్నారు. పాఠశాల విద్యలో జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని కోరారు. అవార్డు స్వీకరించిన వారు మాత్రమే కాకుండా చాలా మంది ఉపాధ్యాయులు తమ సేవలను గోప్యంగా అందిస్తున్నారని అన్నారు. వారందరికీ అభినందనలు తెలిపారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులను గమనిస్తూ ఉండాలని, వారు ఎలాంటి ఒత్తిళ్లకు లోనవ్వకుండా చూసుకోవాలని అన్నారు. చెడు అలవాట్ల బారిన పడకుండా సంరక్షించాలని సూచించారు. విద్యార్థులను తల్లిలా ఆదరిస్తూ సన్మార్గంలో నడిపించాలని అన్నారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 43 మంది ఉపాధ్యాయులకు, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 17 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు.

## 3 లక్షల రూపాయలఎల్వోసీ అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.



**జగిత్యాల సెప్టెంబర్ 03 జన సముద్రం జిల్లా స్టాఫర్**
జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామానికి చెందిన ఆశా వర్కర్ మహంకాళి అశ్విని మెదడు సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆర్థికంగా చికిత్స చేసుకునే స్తోమత లేకపోవడంతో స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ బోనగిరి నారాయణ,జాగిరి శ్రీనివాస్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి అశ్విని విషయాన్ని తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం 3 లక్షల రూపాయల ఎల్వోసీ నీ అశ్విని కుటుంబ సభ్యులకు అందజేశారు.యల్ఓసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపిన అశ్విని కుటుంబ సభ్యులు

## ఆస్పత్రిలో వైద్య ఖర్చుల కోసం... ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ -ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం.



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్3**
నియోజకవర్గం,తలకొండపల్లి మండలం, తలకొండపల్లి గ్రామానికి చెందిన పెరుమాళ్ళ శివప్రసాద్ విషం (పాయిజన్) తాగి కల్వకుర్తి పట్టణ సమీపంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడని సమాచారం తెలుసుకున్న ఉప్పల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకొని ఆర్థికంగా ఇబ్బందిగా ఉందని కుటుంబ సభ్యులు తెలుపగా వెంటనే స్పందించిన తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ అనుచరుడు అజిలాపూర్ రమేష్ గౌడ్ ద్వారా బాధితుని కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.

# ప్రజలు మరువలేని మహానేత డాక్టర్ ,వైఎస్ఆర్..

**-కుందుర్పులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 16వ, వర్ధంతి వేడుకలు.**
**-వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళిళులు.**

**కుందుర్పి, సెప్టెంబర్ 4, జనసముద్రం :**
దివంగత మాజీ సీఎం, వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ప్రజలు ఎన్నటికి మరువలేని మహానేత అని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు, నాయకులు అన్నారు. బుధువారం
మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా. ఈ వేడుకలును కుందుర్పి పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక ఎంఆర్పి కార్యాలయం ప్రక్కన దివంగత ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ , నిలువెత్తు కాంస్య విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి, పూజలు చేసి ఘనంగా ఆయనకు నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు. కురుబ ,గుండప్ప గారి మద్రిసామి మాట్లాడుతూ. కాంగ్రెస్‌పార్టీ హయాంలో ఆయన ఏపీ ముఖ్యమంత్రి అయి , సుపరి పాలన ప్రజలకు చేరవేయడంలో వైయస్,ఆర్, వ్యవహరించిన తీరు ఓ ప్రభంజనం అని చెప్పారు. డా, దివంగత రాజశేఖర్ రెడ్డి నవ్వులో స్వచ్ఛత, పిలుపులో ఆత్మీయతలు వుంటాయని వారు ఈ సందర్భంగా కొనియాడారు. కాగా
మాట తప్పని, మడమ తిప్పని నేత
గుణంతో వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. అంతటి మహానేతను కొల్పోయి నేటికీ 16 ఏళ్ల గడిచిపోయాయని గుర్తు



చేశారు, అయితే ఆయన ఆ జ్ఞాపకాలు నేటికీ భౌతికంగా లేకపోయినా ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయేరే తప్ప చెరిగిపోలేదన్నారు. మండల వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ 16 ,వ,వర్ధంతి అత్యంత ఘనంగాఈకార్యక్రమాన్నివేరువేరుగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, వివిధగ్రామాలనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట అభివృద్ధిలో రాయలసీమలోనే అగ్రిగామి చేస్తాం: చమర్తి జగన్మోహన్ రాజు







**- ఒంటిమిట్ట అభివృద్ధికి భుజం భుజం కలుపుదాం**
**- అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు**
**- శ్రీరామ ఎత్తిపోతల పథకం శాశ్వత ప్రాతిపదికన పూర్తి చేస్తాం**

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 3 :**
ఒంటిమిట్టను అభివృద్ధిలో రాయలసీమలోనే అగ్రగామిగా చేస్తామని తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు వెల్లడించారు . బుధవారం ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయంలో మండలాధ్యక్షురాలు అక్కి లక్ష్మీదేవి అధ్యక్షతన ఒంటిమిట్ట మండల సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇన్చార్జి సమర్థి జగన్మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు
ఒంటిమిట్ట మండల సభ భవనంలో బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం అభివృద్ధి, సంక్షేమ అంశాలతో సందడిగా సాగింది. జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి, ఎంపీడీవో సుజాతతో పాటు మండలస్థాయిఅధికారులు,ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొని మండల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.
జగన్మోహన్‌రాజు‌శాఖలపనితీరుపై సమీక్ష జరిపారు. మాధవరం గ్రామంలో పట్టాలు ఉన్నా ఇప్పటికీ స్థలాలు చూపకపోవడంపై ఆయన రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. పట్టాలు ఉన్న వారికి తక్షణమే స్థలాలను చూపాలని ఆదేశించారు. అలాగే అక్రమ లేఔట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ పనుల విషయంలో ఎస్టిమేషన్‌లు సిద్ధం చేసి ఆలస్యం చేయకుండా పంపాలని కోరారు.
ఇరిగేషన్ అధికారులు ఇప్పటికే శ్రీ రామ ఎత్తిపోతల పథకం కోసం 12 కోట్లతో ఎస్టిమేషన్‌లు ప్రభుత్వానికి పంపించామని తెలిపారు. మండల అభివృద్ధి అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ జగన్మోహన్ రాజు, "ఒంటిమిట్ట మండలానికి ప్రాణాధారం శ్రీరామ ఎత్తిపోతల పథకం. దీన్ని పూర్తి చేయడం నా లక్ష్యం. పథకం అమలు ద్వారా రైతులు, వ్యవసాయరంగం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కొత్త ఊపిరి పీలుస్తాయి" అని నొక్కి చెప్పారు. జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి మాట్లాడుతూ, "రాష్ట్ర అధికారిక దేవస్థానం అయిన ఒంటిమిట్ట శ్రీకోదండరామాలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను. అలాగే మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.
తదుపరి ప్రసంగంలో జగన్మోహన్ రాజు అభివృద్ధి, సంక్షేమంపై స్పష్టమైన సందేశం ఇచ్చారు. "ఎంపీపీ ఆహ్వానం మేరకు చట్ట ప్రకారం మీటింగ్లో పాల్గొన్నాను. అందరం కలిసి అభివృద్ధి కోసం కృషి చేద్దాం. అధికార పార్టీ, ఉద్యోగులు అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. అభివృద్ధి, సంక్షేమ అంశంలో ఎలాంటి వివక్ష లేకుండా పనిచేస్తున్నాం. పాత బకాయిలను కూడా చెల్లించాం. ప్రజలకు ఏది ముఖ్యమో అదే చేయడమే మా ధ్యేయం" అని ఆయన అన్నారు.
ప్రభుత్వ పథకాల అమలుపై మాట్లాడుతూ, "సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం. పేదల లేని సమాజం కోసం పీ-4 పథకాలను ప్రవేశపెట్టాం. దేవాలయాలఅభివృద్ధికిప్రత్యేకశ్రద్ధతీసుకుంటున్నాం. ప్రజల సమస్యలను సమస్యలుగానే కాకుండా పరిష్కారాల దిశగా చూడాలని అధికారులకు సూచించాను. సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి. అర్హత కలిగిన ఎవరూ నష్టపోకూడదు. ప్రతి పథకం లబ్ధిదారులకు చేరాలి" అని ఆయన పిలుపునిచ్చారు.
జగన్మోహన్ రాజు ఇంకా మాట్లాడుతూ, "పేదల లేని ఆంధ్రప్రదేశ్‌ను చూడాలనే లక్ష్యంతో చంద్రబాబు ముందుకు వెళ్తున్నారు. చంద్రబాబు నాయుడు ఆలోచనల నుంచే ఒంటిమిట్ట అభివృద్ధి పుట్టింది. ఒంటిమిట్టకు ఆధ్యాత్మిక పర్యాటకానికి కావాల్సిన అన్ని వసతులు ఉన్నాయి. మాధవరం చేనేత బ్రాండింగ్‌ను రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో ప్రమోట్ చేయాలి. ఒంటిమిట్ట చెరువు సుందరీకరణ పనులను టీటీడీ బాధ్యతగా తీసుకుంది. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు" అని విశ్వాసం వ్యక్తం చేశారు.
చివరగా ఆయన, "భుజం భుజం కలుపుదాం ఒంటిమిట్టఅభివృద్ధిలోఅందరంభాగస్వాములవుదాం. సంక్షేమం, అభివృద్ధి, ఆధ్యాత్మిక పర్యాటకం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థఈ నాలుగు స్తంభాలపై ఒంటిమిట్టబలంగానిలుస్తుంది" అని పిలుపునిచ్చారు.

# వెయ్యి మందికి వినాయక అన్నదాన కార్యక్రమం

## సతి సమేతంగా వినాయకుడికి పూజలు మహా న్యూస్ రిపోర్టర్ ధను

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3**
లక్కిరెడ్డిపల్లె లో మూడు రోడ్లు కూడలి నందు వినాయక వద్ద భక్తులకు గొప్ప అన్నదాన కార్యక్రమం. వెయ్యి మందికి పైగా వినాయక కమిటీ సభ్యుల సహాయంతో మహా న్యూస్ రిపోర్టర్ ధను చేయించడం జరిగినది తను మాట్లాడుతూ
వినాయకస్వామివద్దఈ కార్యక్రమాన్ని నిర్వహించడం నా పూర్వజన్మ సుకృతం అని అలాగే సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు కమిటీ సభ్యులతో కలిసి వినాయక ప్రతిమ వద్ద సతీ సమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. వెయ్యి మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ధను నిర్వాహకులు దుష్యాలవతో సత్కరించి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.
అనంతరం ఏర్పాటు చేసిన గొప్ప అన్నదాన



కార్యక్రమంలో వారు పాల్గొని భక్తులకు అన్న ప్రసాదమును వడ్డించారు.
ఈ సందర్భంగా హిందూ, ముస్లిం అనే కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ వినాయక చవితి పండుగను సోదర భావంతో కలిసిమెలిసి పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషదాయకమన్నారు.
ప్రతి ఒక్కరికి వినాయకుడు ఆశీస్సులు ఉండాలని, ఆదిదేవుడు గణపతి దేవుడు ఆశీస్సులతో మంచి వర్షాలు కురిసి ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతోఉండేలాచూడాలనికోరుతున్నామన్నారు . ప్రతి ఏటా ఈ ప్రాంతంలో వినాయక మండపం ఏర్పాటు చేసి దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహింపచేస్తుందడం అభినందనీయమని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు టైపిస్ట్ రమణ,గురుస్వామి రమణ, వార్త రిపోర్టర్ నాగేంద్ర, గంగాధర్,గోవిందవెంకటేశు,,గంటవెంకటకృష్ణయ్య, కట్టమీద ఆంజనేయులు,వెంకటేష్ టీచర్, సురేష్, శ్రీకాంత్, వెంకీ, కావలి కిషోర్, తదితర భక్తులు పాల్గొన్నారు

# మాచర్ల శ్రీహర్ష జూనియర్ కాలేజ్ నందు జరిగిన జాతీయ హెల్ప్ లైన్ (1097) నెంబర్ ప్రచారంపై చైతన్య కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 3**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లో రెండు నెలలపాటు జరుగుతున్న హెచ్ఐవీ/ఎయిడ్స్ పై ఐఈసీ ప్రచార కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా ఎయిడ్స్ నివారణ, మరియు నియంత్రణ సంస్థ మార్గదర్శకత్వంలో, రీడ్స్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మాచర్ల శ్రీ హర్ష జూనియర్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నాలుగవ థీమ్ "జాతీయ టోల్-ఫ్రీ ఎయిడ్స్ హెల్ప్‌లైన్ నంబర్ - 1097 ప్రచారం" పై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా మాచర్ల ఐ సి టి సి కౌన్సెలర్ బి. శ్రీనివాస్ రావు హాజరై, విద్యార్థులకు హెచ్ఐవీ వ్యాధి వచ్చే రిస్క్ ఫాక్టర్స్, నివారణ చర్యలు, అలాగే ప్రభుత్వ ఆరోగ్య సౌకర్యాలు అయిన ఐసిటిసి సెంటర్లు, ఏ ఆర్ టి సెంటర్లు మరియు ఎస్టిఐ క్లినిక్స్ గురించి వివరించారు.
సపోర్ట్ పర్సన్స్‌గా శ్రీ హర్ష జూనియర్ కాలేజ్ చైర్మన్ బి. వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ వి.యమ్. రాజశేఖరరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎ.నిర్మల్ బాబు, రీడ్స్ ఎన్‌జీవోఅవుట్‌రిచ్ వర్కర్ మౌలాబి, రమాదేవి,ఆషా, మస్తాన్ బి సహకారం అందించారు.
ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా చర్చల్లో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఐఈసి మెటీరియల్స్ ప్రదర్శించి అవగాహనను మరింత బలపరిచారు.
ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో ఉన్న అపోహలు తొలగి, ఆరోగ్య సేవలను వినియోగించే చైతన్యం



పెరగడమే కాకుండా, హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణలో ప్రజలను భాగస్వాములను చేయడం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్ణయించుకున్నారని తెలియజేశారు.

# ఒంటిమిట్ట మండల సమస్యలు పరిష్కరించాలని మంత్రి నారా లోకేష్ కుకొమరా వినతి

**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 3:**



ఒంటిమిట్ట మండలం సమస్యల పరిష్కారంపై నారా లోకేష్ కి రెండో తేదీ మంగళవారం రాత్రి కడప విమానాశ్రయంలో ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య వినతి పత్రం సమర్పించడం జరిగింది. సమస్యల పరిష్కారానికి తనను విజయవాడలో కలవాల్సిందిగా నారా లోకేష్ ఈ సందర్భంగా నరసయ్యకు సూచించడం జరిగింది. ఈరబిసిజన్ ముగియక మునుపే ఒంటిమిట్ట చెరువుకు శాశ్వత పరిష్కార మార్గంగా ఇనుప గొట్టాలతో మూడు కిలోమీటర్లు మేర పైప్ లైన్ నిర్మాణం చేపట్టాలని ఇందుకుగాను టీటీడీ నుంచి నిధులు మంజూరు అయ్యేందుకు తగిన ఆదేశాలు ఇవ్వాలని నారా లోకేష్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది. సచివాలయానికి వచ్చి సమస్యల పరిష్కారాన్ని ముఖాముఖి చర్చించాలని లోకేష్ తెలిపినట్లు వెంకట నరసయ్య తెలిపారు. సమస్యల పరిష్కారంలో ఎంతో చిత్తశుద్ధి చూపిస్తూ నారా లోకేష్ స్పందించిన తీరు చిరస్మరణీయమని నరసయ్య తెలిపారు.

# శ్రీ సీతారామ గణేష్ సేవా కమిటీ ఆధ్వర్యంలో పోటాపోటీగా జరిగిన డాన్స్ బేబీ డాన్స్ పోటీలు

## రూ5 వేలు ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్న దీక్షితరెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 3:**
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం ఓల్డ్ టౌన్ లోని చిన్న రామాలయం వీధిలో శ్రీ సీతారామ గణేష్ సేవా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాన్స్ బేబీ డాన్స్ పోటీలు పోటాపోటీగా జరిగాయి. ఈ పోటీలలో ప్రథమ బహుమతి 5వేలు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి టీ.దీక్షిత్ రెడ్డి సాధించారు. రెండవ బహుమతి రూ3 వేలు పావని, వైష్ణవి, జాహ్నవి సాధించగా, మూడవ బహుమతి 2వేలు ఓ లక్ష్మీ సాధించింది. ఇక కన్సోలేషన్ బహుమతులు దీక్షిత, అమ్ములు సాధించారు. న్యాయ నిర్ణేతలుగా డాన్స్ మాస్టర్స్ శ్రీను, రాము వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులు డా.గుర్రం రాజశేఖర్ రెడ్డి, ప్రతిభ కళాశాల డైరెక్టర్లు నాగులవలి, నారాయణ, ఆర్య వైశ్యసంఘ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్, కమిటీ నిర్వాహకులు ఓరుగంటి పురుషోత్తం, బత్తినపాటి వాసవి దత్, నాగరాజు, లక్ష్మణ్ కుమార్, వేముల భార్గవ్, పులక సాయి, చంద్రపట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 3 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకా తిరుమల మండలం జాజులకుంట గ్రామం బుధవారం నాడు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సాయిల రమేష్ ,కలపాల రవీంద్ర ,సురేష్ ,పార్టీ నాయకులు నాదెళ్ల వెంకటేశ్వరరావు , రేషన్ డీలర్ రమేష్ , స్థానిక సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# ద్వారకాతిరుమల లో ఘనంగా గణనాథుని ఊరేగింపు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 3 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల స్థానిక ఆర్చ్ గేట్ సెంటర్ నందు 12 వ వార్షికోత్సవం పురస్కరించుకొని బుధవారం నాడు స్వామివారి ఊరేగింపు సందర్భంగా స్వామివారిని పురవీధుల్లో భక్తుల దర్శనార్థమై భారీ రథంపై భారీ ఫ్లవర్ డెకరేషన్తో అనేక రకాల ఫ్రూట్స్ పుష్పాల అలంకరణలతో ఎంతో సుందరంగా మును పెన్నడూ లేని విధంగా భారీ రథంతో స్వామి వారి అంగరంగ వైభవంగా చిత్ర విచిత్ర వేషధారణలతో స్వామివారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు మొగతడకల శ్రీనివాసరావు మరియు ఓం ప్రకాష్ విచ్చేసి స్వామివారి రథము దగ్గర కొబ్బరికాయ కొట్టి ఊరేగింపు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పాకనాటి శేషు, కమిటీ సభ్యులు మొయ్య శివ కుమార్,శ్రీను,శ్యామ్,బాబీ,మధు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద రెడ్డయ్య యాదవ్ కు ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నాయకులు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవి శాఖ డెవలప్మెంట్ డైరెక్టర్ గా నియమితులైన యర్రగోళ్ల పెద్ద రెడ్డయ్య యాదవ్ ని సన్మానించి, హార్దిక హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన కస్తూరాజు గారి పల్లి గ్రామ టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో రెడ్డయ్య యాదవ్ మాట్లాడుతూ అడవుల అభివృద్ధి, చెట్లు పెంచడం, బాధ్యతగా నిర్వహిస్తానని తెలియజేశాడు ఇప్పటివరకు నాకు అభినందనలు తెలియజేసిన ప్రతి ఒక్క నాయకునికి కార్యకర్తకు స్నేహితునికి బంధువులకి ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలియజేశాడు నా పైన నమ్మకం ఉంచి ఈ పదవికి రావడానికి కారణమైన రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశాడు ఈ కార్యక్రమంలో మాగంటి పాపయ్య, దేవనాథరెడ్డి ,జనార్దన్ రెడ్డి సిద్ధక వెంకటరామిరెడ్డి ,సుధీర్ ,మాజీ డీలర్ రామయ్య చాగలగుటపల్లి డీలర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు



# బొంతువలసలో ఫెయిత్ మినిస్ట్రీ మెగా మెడికల్ క్యాంప్ఏర్పాటు

## అన్నా, వస్త్రాలుదా నములు మందులు పంపిణి.చేశారు



**జనసముద్రం న్యూస్,తేది సెప్టెంబర్ 3**
అల్లూరి జిల్లా, గూడెం కొత్త వీధి బొంతు వలస గ్రామం లో ఫేయితే మినిస్ట్రీ కమిటీ సభ్యులు మానవత దృక్పథంతో అల్లూరి ఏజెన్సీ మారుమూల వెనుకబడిన గిరిజన గ్రామాల్లో బాగా ఆర్థికంగా వెనుకబడిన గ్రామాలను గుర్తించి స్వచ్ఛంద దృక్పథంతో బొంతువలస గ్రామంలో సుమారు వందమంది పేద గిరిజనులకు వైద్య సేవలు అందించి ఆహారం పెట్టి వస్త్ర దానం చేశారు
ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ సూర్యనారాయణ, ఫెయిత్ మినిస్ట్రీ ఫౌండర్స్ మాత సుధీరు, జోసెఫ్, శీలం శైలసు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లావ్యాప్తంగా మూడు జనరల్ బార్లకు దరఖాస్తులు ఆహ్వానం

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3**
ప్రభుత్వం వారు నూతనంగా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయదలచిన 03 జనరల్ బార్లకు దరఖాస్తులు కోరుతూ జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సయిజ్ అధికారి మధుసూదన్ గజిట్ విడుదల చేశారు. జిల్లాలో రాయచోటిలో -1,మదనపల్లిలో -1, పీలేరు నందు -1 బార్ కు దరఖాస్తులు కోరబడినవి. దరఖాస్తు చేయుటకు చివరి తేది:14.09.2025 సాయంత్రం 6.00 గంటలు.డ్రా తీయు తేది 15.09.2025 ఉదయం 8.00 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గల PGRS హాల్ నందు.కావున దరఖాస్తు చేయదలచిన వాళ్ళు 5 లక్షల రూపాయల బ్యాంక్ డిడి తీసుకొని కడప రోడ్డు నందుగల జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సయిజ్ కార్యాలయం నందు దరఖాస్తు ప్రాసెస్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది.

# శ్రీ కాళీయ మర్దన మహాగణపతి కి కేశవరెడ్డి ప్రత్యేక పూజలు



**జనసముద్రంన్యూస్,మాచర్ల , సెప్టెంబర్ 3**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని ఓల్డ్ టౌన్ లో చిన్న రామాలయం వీధిలో శ్రీ సీతారామ గణేష్ సేవా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కాళీయ మర్దన మహాగణపతి విగ్రహానికి తెలుగు దేశంపార్టీ సీనియర్ నాయకులు యొనుముల కేశవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు కొండవీటి రాఘవచార్యులు శ్రీ కాళియ మర్దన మహాగణపతి స్వామి విశిష్టతను గురించి వివరించారు. గత 24 సంవత్సరాలుగా సీతారామ గణేష్ సేవా కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఏర్పాటు చేయడం సంతోషకరమని, కమిటీ నిర్వాహకులను కేశవరెడ్డి అభినందించారు. గురువారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు ఓరుగంటి పురుషోత్తం, బత్తినపాటీ వాసవిదత్ తెలిపారు. 6వ తేదీన సాయంత్రం స్వామివారి లడ్డు వేలంపాట, అనంతరం లక్కీ డీప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాత్రి 7 గంటలకు కాళీయమర్దన మహాగణపతి విగ్రహాన్ని ప్రత్యేక వాదం అలంకరించి మేళ తాళాలు, కనకతప్పట్లతో నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

# ప్రభుత్వ బాలుర గృహంలో నట శిక్షణ శిబిరం





**జనసముద్రం న్యూస్, జ్ఞానాపురం,విశాఖపట్నం,సెప్టెంబర్3:**

ప్రభుత్వ బాలుర గృహంలోని బాలలకు నవరస థియేటర్ ఆర్ట్స్అసోసియేషన్ నట శిక్షణ శిబిరాన్ని ప్రారంభించింది. నవరస థియేటర్ ఆర్ట్స్ వ్యవస్థాపక కార్యదర్శి పి. వి. రమణ మూర్తి ఆధ్వర్యంలో దీన దయాళ్ పురంలోని ప్రభుత్వ బాలుర గృహం మంగళవారం నట శిక్షణా శిబిరం మొదలయ్యింది.

గృహం పరవేక్షకులు రమణ మూర్తి సహాయ సహకారాలతో సహాయ పర్యవేక్షకులు ఓ.వి. ఎల్. సత్యనారాయణ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. నవరస అధ్యక్షులు నాగనబోయిన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశంలో రంగస్థల సీనియర్ నటి డి హేమ వెంకటేశ్వరి, గృహం ఉపాధ్యాయులు, రంగస్థలం నటుడు ఆర్. యశ్వంత్ పాల్గొన్నారు. గడిచిన ఐదేళ్లుగా ప్రభుత్వ బాలుర గృహంలో నట శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు నవరస కార్యదర్శి పివిఆర్ మూర్తి తెలిపారు బాలలు ఎంతో క్రమశిక్షణతో నట శిబిరంలో పాల్గొని చక్కటి ప్రదర్శన ఇచ్చే స్థాయికి సిద్ధమవుతున్నారని ఆయన పేర్కొన్నారు. నట శిక్షణ శిబిరానికి అవకాశం కల్పించిన ప్రభుత్వ బాలుర గృహం అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. రెండు వారాలు ఈ శిక్షణ శిబిరంలో 28 మంది బాలురు తర్ఫీదు పొందనున్నారు.

# వినాయక అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న షఫీ నాయక్, నాగేశ్వర్ నాయుడు

**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3 :**

లక్కిరెడ్డిపల్లి మండలం గుడ్లవారిపల్లెలో నెలకొల్పిన వినాయక ప్రతిమ వద్ద పాల ఏకరి చైర్మన్ నాగేశ్వర నాయుడు తో కలసి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

గుడ్ల వారి పల్లె కు చెందిన మల్లినాయుడు పిలుపు మేరకు పాల ఏకరి చైర్మన్ నాగేశ్వర నాయుడు తో కలసి గుడ్ల వారి పల్లె వినాయకుని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించన మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ సమ్మె డి షఫీ నాయక్ భక్తుల అందరితో కలిసి సహ బంక్తి భోజనాలు చేసారు ఈ కార్యక్రమంలో మల్లీ నాయుడు నారె వీరభద్ర నాయుడు, నాగార్జున నాయుడు, మహమ్మద్, గంట నాగార్జున, గోవిందు



వెంకటేష్, శ్రీరాముల నాయుడు, గోపాల్, సిద్ధప్ప నాయుడు ఊరి ప్రజలు వినాయక భక్తులు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మొబైల్ - ఆధార్ క్యాంపులు

## గిరిజన ప్రజలు ఈ సాకర్యాన్ని వినియోగించుకోవాలి:జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 03:**

బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మొబైల్-ఆధార్ క్యాంపులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న మండలాలలో మొబైల్-ఆధార్ క్యాంపులు నిర్వహించబడతాయని, సంబంధిత మండలాల సచివాలయాలలో క్యాంపులు జరుగుతాయని పేర్కొన్నారు.

ఈ క్యాంపులలో ఆధార్ కార్డు లేని వారు నూతన కార్డు కోసం ఎన్రోల్మెంట్, ఆధార్ కార్డులో మార్పులు, బయోమెట్రిక్ అప్డేట్ తదితర సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సేవలను గిరిజన ప్రజలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

మొబైల్ ఆధార్ క్యాంపును ప్రారంభించిన అనంతరం బొల్లెపల్లి అసిస్టెంట్ అనే పిల్లవాడికి సంబంధించిన ఆధార్ అప్డేట్ చేసి సంబంధిత ఫారంను పిల్లవాడికి జిల్లా కలెక్టర్ అందజేశారు.

# కొయ్యూరు మండల రైతులకు విజ్ఞప్తి



- రైతులందరు పంట నమోదు చేసుకోండి
- వ్యవసాయశాఖ అధికారి ఐ. భాను ప్రియాంక

**కొయ్యూరుజనసముద్రం న్యూస్, తేదిసెప్టెంబర్ 3**

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలంలోని రైతులందరూ తమ పొలంలో సాగు చేస్తున్న వ్యవసాయ మరియు ఉద్యాన పంటల వివరాలను ఆన్లైన్లో ఈ-పంట విధానం ద్వారా నమోదు చేయించాలని మండల వ్యవసాయశాఖ ధికారి ఐ. భాను ప్రియాంక కోరారు. రైతు సేవ కేంద్రంలోని ఆర్ఎస్కే ఇంచార్జి వద్ద పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్తో సంప్రదించి పంట నమోదు చేయించాలని సూచించారు. ఈ-పంట నమోదు ద్వారా రైతులు ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ, ధాన్యం కొనుగోలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంట నష్టపరిహారం, రాయితీలు వంటి పథకాల ప్రయోజనాలను పొందవచ్చు. ఈ నమోదు కోసం సెప్టెంబర్ 30 తేదీలోపు పంట నమోదు చేయించాలని కోరుతున్నాము.

# పాడేరు బదిలీ అయిన కొయ్యూరు సిఐ వెంకటరమణ.



**కొయ్యూరుజనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 3**

అల్లూరి జిల్లా,కొయ్యూరు సీఐగా విధులు నిర్వహిస్తున్న వెంకట రమణ పాడేరు క్రైమ్ విభాగానికి బదిలీ కాగా ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ నేతలు ఎంపీటీసీ, మండల అధ్యక్షులు బిడిజాన అప్పారావు,వారా నూకరాజు, జడ్పీటీసీ, జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు నీలాపు సూరిబాబు, రేగడి ముసిలి నాయుడు,సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు పొట్టిక పోతురాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి, అంతాడ సర్పంచ్ సుర్ల చందర్రావు, రమణ కంటారం,సీనియర్ నేత ఉల్లి రామూర్తి, వైసిపి నేత గోకిరి చిన్నారావు,వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేపు కన్నబాబు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు.

# మొక్కలను పెంచు కొందాం... పర్యావరణంను పరిరక్షిద్దాం.



- పచ్చని చెట్లతోనే కార్బన్ డయాక్సైడ్ ను గ్రహించి,
- ప్రజలకు ఆక్సిజన్ సరఫరాకు పచ్చని చెట్లు దోహదం.
- నేటి మొక్కలులే రేపటి చెట్లు.
- పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు.
- చెట్ల విరివిగా నెలకొల్పితే క్షేమం, లేకపోతే క్షామం తప్పదు.
- వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురియాలంటే , మానవ మనుగడకు మొక్కలు చాలా అవసరం .

**కుందుర్పి, సెప్టెంబర్, 4, జనసముద్రం :**

పాఠశాలలో గ్రామాలలో పచ్చని మొక్కలను విరివిగా పెంచుకుందాం, పర్యావరణాన్ని కలుషితం కాకుండా పరిరక్షించేలా కాపాడుకుందాంని, ఆ దిశగా ముందుకు మనం పయనించాలని ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని అపిలేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా నేటి మొక్కలు రేపటి చెట్లు అన్న చందంగా ఈ నినాదంను కార్యచరణలో పాటించేలా ఉపాధ్యాయులు , విద్యార్థులు ఆధ్వర్యంలో నడుం బిగించి శ్రీకారం చుట్టేలా మొక్కలు నాటారు. పాఠశాల విద్యార్థుల కు ఒక్కక్కరికి ఒక్కక మొక్కలు ఇచ్చి పాఠశాల ఆవరణంలోను పచ్చని చెట్లు నాటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నేటి మొక్కలే రేపటి చెట్లు అన్నారు. సమాజంలో మానవ మానుగడకు మొక్కలు చాలా అవసరం అన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని వివరించారు.

చెట్లను ఎక్కడైతే విరివిగా నెలకొల్పితే అక్కడ క్షేమంగా ఉంటుందన్నారు. చెట్లు విరివిగా లేకపోతే క్షామం తప్పదన్నారు. వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురియలాంటే మొక్కలు చాలా అవసరం అని, ఆ దిశగా ప్రతి ఒక్కరు మొక్కలును నాటాలన్నారు. పచ్చని చెట్ల ద్వారానే మనకు కార్బన్డయాక్సైడ్ గ్రహించి, ప్రజలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ ను సరఫరా చేస్తాయని, చేయడానికి చాలా చక్కగా చెట్లు దోహదపడతాయని సూచించారు. తద్వారా విద్యార్థులకు చెట్లను నాటిన తర్వాత వాటి సంరక్షణ భాద్యతలు అప్పగించారు. కాగా పిల్లల మదిలో చిన్ననాటి నుండే మొక్కలు పట్ల ఉపయోగాలు

పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్ర గురించి ఉపాధ్యాయులు బొమ్మయ్య నిశితంగా వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు .

ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, హనుమంతరాయుడు , ఉపాధ్యాయులు బొమ్మయ్య , నాగేశ్వరి, సురేష్ , లోకేష్ , రాజా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట తప్పని తెలుగు దేశం ప్రభుత్వం






- సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్.
- మహిళా పక్షపాతి కూటమి ప్రభుత్వం
- హామీల అమలులో సఫలం చేసిన కూటమి ప్రభుత్వం
- ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి ఎం. శిరీష దేవి విజయ్ భాస్కర్,

**జనసముద్రం న్యూస్,తేది సెప్టెంబర్ 3**

కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యాయని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం. శిరీషదేవి విజయ్ భాస్కర్ అన్నారు. రాజవొమ్మంగి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ప్రాంగణంలో బుధవారం స్త్రీ శక్తి పథకంలో మహిళలలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమం విజయోత్సవ సభను మండల కార్యదర్శి ఎం. కేశవ్ అధ్యకతన నిర్వహించారు. ఈ సందర్బంగా

తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఆధ్వర్యంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు తక్కువ కాలంలో పారదర్శకంగా అమలు చేసినఘనతకూటమిప్రభుత్వానికిచెందిందన్నారు. ముఖ్యంగా మహిళల పట్ల తమ ప్రభుత్వానికి అమోఘమైన సదభిప్రాయం ఉందన్నారు. ఈ క్రమంలో మహిళలు కొరకు మన ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ పథకాల్లో ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తుంద న్నారు. దీనిలో భాగంగా మహిళల కోసం ప్రత్యేకంగా దీపం పథకంలో సంవత్సరానికి మూడు గ్యాస్ బండలు ఉచితంగా ఇస్తున్నామన్నారు. అలాగే తల్లికి వందనం పథకంలో భాగంగా చదువుతున్న ప్రతి విద్యార్థి, విద్యార్థినుల తల్లుల బ్యాంకు ఖాతాలో రూ. 13000/-లు చొప్పున వేసిన ఘనత తమదన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో మొదటి విడతగా రూ. 7000/-లు జమచేసినట్లు తెలిపారు. ప్రస్తుతం మహిళలు కోసం ఇచ్చిన స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసి మహిళల మోముల్లో ఆనందోత్సవాలు నింపిన చరిత్ర కూటమి పార్టీకే చెల్లిందన్నారు. ప్రస్తుతం ఉచిత బస్సు పథకంలో భాగంగా ఇప్పటికే రోజుకి 18 లక్షల మంది మహిళలుదీనినిసద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. మహిళలు ఈ పథకం ద్వారా చాలా ఆదా పొందుతున్నారని పేర్కొన్నారు. ఉచితబస్సు పథకం పై క్షుణ్ణంగా వివరించారు. మహిళలకు త్వరలో ఈ పథకం లబ్ధిపొందేలా స్మార్ట్ కార్డులు మంజూరు చేస్తామన్నారు.

అలాగే నిరుద్యోగులు కొరకు DSC నియామకం చేపట్టినవిధానం పై వివరించారు. రాష్ట్రానికి తీసుకువచ్చిన పరిశ్రమలు మరియు మహిళలు అందరూ పారిశ్రామిక వేత్తలుగా చేసే బృహత్తర ప్రణాళిక చేస్తున్నట్లు తెలిపారు. మహిళామూర్తుల కోసం ప్రత్యేకంగా రాయితీలు అందిస్తుంది కూటమి ప్రభుత్వం అన్నారు.

సామాజిక ఫించన్లు గత ప్రభుత్వం కంటే ఎక్కువగా పెంచి మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే సంక్షేమ పథకాలు అందని వారిపై ప్రత్యేక చర్యలు తీసుకుని వారిని ఆయా సచివాలయాల్లో మరలా దరఖాస్తు చేసుకుంటే లబ్ధిపొందేలా చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే తాను స్వంతంగా తన ఆర్థిక వనరులతో చేసిన పలు మేలుకరమైన సేవలు పై వివరించారు. అసత్య ప్రచారాలు చేసే ప్రతిపక్షం పార్టీ పై నిప్పులు కురిపించారు. నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు మాట్లాడుతూ మహిళలు కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు కోసం క్షుణ్ణంగా వివరించారు. అలాగే కొందరు మహిళా లబ్ధిదారులు ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలపై స్వీయ అనుభూతిని వ్యక్త పరిచి ఆనందం వ్యక్తపరిచారు. అలాగే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ముందుకు సాగేలా చేస్తున్న కూటమిప్రభుత్వం పై అభినందనలు వర్షం కురిపించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు కార్యక్రమంలో AMC చైర్మన్ లోతా లక్ష్మణరావు,, మండలం పార్టీ నాయకులు గొల్లపూడి పెద్దిరాజు, క్లస్టర్ ఇంచార్జి ముప్పన కేశవ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈరోజి స్వప్న కుమారి, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, ఎంపీటీసీ సత్తిబాబు, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, AMC డైరెక్టర్లు జి. మాణిక్యం, కేసిరెడ్డి శివ, తెదేపా మండల నాయకులు మాకాడ బుల్లమ్మ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ, కార్యదర్శి సాగిన దేవి, కోశాధికారి కోసూరి లక్ష్మి, జిల్లాసమాఖ్యఅధ్యక్షురాలు కె.వరలక్ష్మి, రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, అడ్డతీగల PACS అధ్యక్షులు బూర్లె హరిబాబు, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు వై. నిరంజనీదేవి, మాజీ ఎంపీపీలు ప్రభ, రెడ్డి రమణ, మాజీ ఎంపీటీసీలు డి. చిన్నతల్లి, సావిత్రి, మాజీ సర్పంచ్ కోపూరి రత్నం, జనసేన మండల అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, భాజపా మండలం అధ్యక్షులు తాము సూరిబాబు, మారిశెట్ల వెంకటేశ్వరరావు, సుమారు నాలుగు వేల మంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజిని సన్మానించిన మాజీ వార్డు మెంబర్ చల్లూరి వేణు.



**జనసముద్రం న్యూస్ 04 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండల నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, చింతలపల్లి మాజీ ఎంపీటీసీ,సుకినే సంతాజి ని ఘనంగా సన్మానించిన ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ చల్లూరి వేణు,ఆధ్వర్యంలో సుకినే సంతాజి వారి నివాసంలో పూల బొకే అందజేసి శాలువతో సన్మానించడం జరిగింది, ఆయన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఆయన మరిన్ని పదవులు చేపట్టాలని ఆయన కష్టానికి తగిన గుర్తింపు ఇచ్చిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ చల్లూరి వేణు టి ఆర్ ఆర్ ఎస్ అధ్యక్షులు హింగే భాస్కర్, రిపోర్టర్ శ్రీ రామోజు సతీష్ చారి, రిపోర్టర్ కందుకూరి రాజన్న, స్వతంత్ర టీవీ రిపోర్టర్ వెంకటేష్, రిపోర్టర్ నల్లా రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వర్ధిల్లాలి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఇందిరమ్మ ఇల్లు పేదోడి కల

**చిరుమామిడి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3,**

లిఈరోజు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుందరగిరి & గగిరెడ్డిపల్లి & లంబడిపల్లి. గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతరలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి గారు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలాగందుల లక్ష్మణ్ & నరాల రాజయ్య &సందబోయిన సంపత్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అంగన్వాడీలు స్కూల్ కిచెన్ షెడ్లు అదనపు భవనాలు, సీసీ రోడ్లు గ్రామ మంచినీటి సౌకర్యానికి అవసరమైన మోటార్ బోర్ , గ్రామ పేద ప్రజలకు ఆరోగ్య పరమైన సహాయాలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎల్ఓసిలు పలు అభివృద్ధి పనులు మరియు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎండి కుత్బుద్దీన్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఓరుగంటి భారతి దేవి , మండల ఉపాధ్యక్షులు పచ్చిమాట్ల జగన్ ,అందే సురేష్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు



ఎండి షాబోద్దీన్, , మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, రెడ్డి సంగం మండల అధ్యక్షులు కాటం సంపత్ రెడ్డి, బీసీ సంగం మండల అధయక్షులు రామోజు రాజు,‘ గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, వంటకాల సంపత్ రెడ్డి, పీచు మల్లారెడ్డి, తెలు వెంకన్న , ఎలగందుల లక్ష్మణ్ , ఎంద్రా అనిల్, తాజా మాజీ ప్రతినిధులు , శ్రీమూర్తి రమేష్, మండల సీనియర్ నాయకులు, కవ్వంపల్లి సంజీవ్, ఖాతా తిరుపతి , ఠాగూర్ దిలీప్ సింగ్, సందెబోయిన రాజు ,గట్టి వెంకటేశ్వర్లు , రాజేశ్వర్ రెడ్డి బొమ్మగని వెంకటేశ్వర్లు ముసపూరి తిరుపతి ,పర్శరములు , బొమ్మగాని వెంకటేశ్వర్లు,మండల యువజన నాయకులు జిల్లెల్ల రమేష్ , బట్టు శ్రీను జిలా శ్రీకాంత్ , కాంగ్రెస్ నాయకులు మంద ఎల్లయ్య , నూనె కుమార్ , జెల్ల కుమార్ ,గందే జీల సంపత్,రమేష్ ,చెంద్రయ్య ,బుర్ర రాజు ,సమ్మయ్య , కునా నంది రాజిరెడ్డి ,ముసపూరి అశోక్,రవీందర్ , రాజయ్య , నంది కొండ మల్లారెడ్డి, జీల శేంకర్, హనుమండ్ల రాజిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం ,సెప్టెంబర్ 04.2025

## హెల్పింగ్ హార్ట్స్ ఎన్జీవోతో ఒప్పందం చేసుకున్నా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల

**కొయ్యూరు,జనసముద్రం న్యూస్, తేది సెప్టెంబర్ 3**

కొయ్యూరు మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం ఒక ముఖ్యమైన ముందడుగు వేసింది. ఈ సందర్భంగా, కళాశాల హెల్పింగ్ హార్ట్స్ అనే ప్రభుత్వేతర సంస్థ (ఎన్జీవో)తో కలిసి కళాశాల యొక్క భవిష్యత్ అభివృద్ధి కోసం ఒక ఒప్పందం (MoU - మెమోరాండం ఆఫ్ అండర్స్టాండ్) కుదుర్చుకుంది. ఈ ఒప్పంద కార్యక్రమం కళాశాల అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేయనున్నది.కార్యక్రమంలో మాట్లాడుతూ డాక్టర్ సుధ ఈ ఒప్పందం కళాశాలలో విద్యా నాణ్యతను మెరుగుపరచడంతో పాటు,విద్యార్థినుల సర్వతోముఖాభివృద్ధికిదోహదపడుతుందని తెలిపారు.

హెల్పింగ్ హార్ట్స్ ప్రతినిధి త్రినాథ్ మాట్లాడుతూ తమ



సంస్థ ఎల్లప్పుడూ విద్య మరియు మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తుందని,ఈ భాగస్వామ్యం ద్వారా కళాశాల విద్యార్థినులకు మెరుగైన అవకాశాలను అందించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## విఘ్నేశ్వరుడి లడ్డు ప్రసాదం ను 35,500రూ.లకు దక్కించుకున్న సూదుల చిన్న మల్లయ్య



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 3:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని రచ్చుమల్లపాడు గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం ఊరేగింపు, నిమజ్జనం సందర్భంగా లడ్డు ప్రసాదం వేలం పాట వేయగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ సూదుల చిన్న మల్లయ్య శ్రీవిఘ్నేశ్వరుని 35,500రూ.లకి వేలం పాట పాడి దక్కించుకున్నారు.

అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం నిమజ్జనం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందుతాయి.మంత్రి మండిపల్లి





**చిన్నమండెం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3**

బుధవారం రోజు ఉదయం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన స్వగ్రామంబోరెడ్డిగారిపల్లిలోప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వం అందించే అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు..

## ద్వారకాతిరుమల దేవస్థానం వారి హై స్కూల్ నందు అఖండ అన్న సమారాధన.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 3 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల స్థానిక హై స్కూల్ నందు శ్రీ వరసిద్ధి వినాయక 43 వ వార్షికోత్సవం పురస్కరించుకుని సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు అట్టహాసం గా నిర్వహించారు. బుధవారం ఉదయం శ్రీ వరసిద్ధి వినాయక యూత్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు .4000 మంది పైనే భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు .

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి పార్టీ మాజీ జడ్పిటిసి కుటుంబ సభ్యులు శ్రీ లక్ష్మీ రమణి శ్రీనివాస్ ఓం ప్రకాష్ చౌదరి మరియు వర సిద్ధి వినాయక సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు భక్తులకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి -నేడు పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు

**కుందుర్పి, సెప్టెంబర్, 3, జనసముద్రం న్యూస్ :**



తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమానికి ప్రజలు విలువగా పాల్గొని జయప్రదం చేయాలని, ప్రధానోపాధ్యాయుడు, గోపీనాథ్, ఉపాధ్యాయులు, కృష్ణమూర్తి, సుబ్బరామప్ప, లు పిలుపునిచ్చారు.

మండల కేంద్రం మైన కుందుర్పి గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఉదయం ఘనంగా నిర్వహించబడును నీ పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమమునకు ఆలిండియా రేడియో సీనియర్ వ్యాఖ్యాత జిగర్లపూడి, శ్యామ సుందర శాస్త్రి ,అష్టావదాని, గురువేపల్లి ,నర్సింహులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. తద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గులు పోటీలును సైతం నిర్వహించుతున్నట్టు వివరించారు.కావున ఉదయం 10 గంటలకు తప్పకుండా హాజరై ఈ కార్యక్రమంను జయప్రదం చేయవలసినది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కుందుర్పి గ్రామ తరపున కోరుచున్నమని పేర్కొన్నారు.

## చిన్నబీరవల్లి గ్రామపంచాయతీ నందు పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపిస్తున్న గ్రామ కార్యదర్శి - గ్రామపంచాయతీ సెక్రటరీ బట్టు మనోహర్



**బోనకల్, మధిర నియోజవర్గం,**
**ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సెప్టెంబర్ 3:**

మండల పరిధిలో గల చిన్నబీరవల్లి గ్రామపంచాయతీ నందు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అనేకచోట్ల నీరు నిల్వ ఉండి దోమల ఉధృతికి కారణం అవుతుంది. దీనివలన గ్రామంలో డెంగ్యూ, మలేరియా జ్వరాలు, వ్యాధులు వ్యాపిస్తాయని గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు చిన్న బీరవల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ బట్టు మనోహర్ ఆగి ఉన్న నీటి నిల్వను జెసిపి సహాయంతో తొలగించారు. రేపు గ్రామంలో అన్ని బజార్లకు బ్లీచింగ్ చల్లించడం జరుగుతుందని, దోమల మందు పిచికారి కూడా చేయడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాలకు గ్రామ ప్రజల సహకారం అవసరమని సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని కలిసికట్టుగా గ్రామఅభివృద్ధికితోడ్పాటునుఅందించాలని సూచించారు.

## దివ్యాంగులుడు దండు విజయ కు జీవనజ్యోతి జీవన పెన్షన్ పథకం



**రైల్వే కోడూరు జన సముద్రంన్యూస్ సెప్టెంబర్ 3**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లి మండలం గోవిందం పల్లె గ్రామపంచాయతీ గోవిందం పల్లె నివాసి వాస్తవ్యులు దండు విజయ్ అను దివ్యాంగులునికి జీవనజ్యోతి జీవన పెన్షన్ పథకం అందిస్తామని చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి తెలిపారు.

వివరాలలోకి వెళితే 3౹9-25 పత్రికలలో వచ్చిన వార్తను చూసి చలించిన జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా అర్హత ఉండి ప్రభుత్వం ద్వారా పెన్షన్ అందని దివ్యాంగులు ఎవరైనా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య ద్వారా పేరు నమోదు చేసుకుని వివరాలు తెలిపిన వారికి జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ మరియు వారి బృందం స్వయంగా సందర్శించి జీవనజ్యోతి జీవన పెన్షన్ పథకం విజయదశమి నుండి ప్రతినెల క్రమం తప్పకుండా రెండవ తారీఖున అందిస్తామని ఈ పెన్షన్ బాధితులకు ప్రభుత్వము నుండి పెన్షన్ పొందని వారిని గుర్తించి పెన్షన్ అందిస్తామని బాధితులకు ప్రభుత్వం ద్వారా అందే వరకు జీవనజ్యోతి జీవన పెన్షన్ పథకం అందిస్తామని

రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వారి జీవన విధానం వారి ప్రతినెల వాడే మందుల కొరకు మరియు కుటుంబ అవసరాలకు సహాయంగా జీవనజ్యోతి ఆనంద నిలయం అందిస్తున్న ప్రత్యేక పథకం ఈ పథకం చైర్మన్ వారి కష్టార్జితం నుండి అందిస్తున్నట్లు ప్రత్యేకంగా గోవిందం పల్లె గ్రామం చేరుకొని ఆచారి కులం నకు చెందిన దండు విజయను పరామర్శించి వారి శ్రీమతికి ధైర్యం తెలిపి ప్రతి నెల రెండవ తారీఖున జీవనజ్యోతి ఆనంద నిలయం చేరుకొని పెన్షన్ తీసుకొన వలసిందిగా తెలిపారు.

## బొప్పాయి రైతులకు కలెక్టర్ నిర్ణయించిన ధరను అమలు చేయాలని సబ్ కలెక్టర్ కి వినతి పత్రం..! ఏపీరైతు సంఘం, సిఐటియు!!



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 3 జనసముద్రం న్యూస్:**

అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని , కోడూరు, చిట్వేలి, ఓబులవారిపల్లి, పుల్లంపేట, పెనగలూరు, మండలాల్లో బొప్పాయి రైతులు 15 వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారని, కోడూరు లో బయట ప్రాంతాల నుంచి వచ్చిన, సెట్లు, స్థానిక మధ్య దళారులు సిండికేట్ఐ, 16 రూపాయల నుండి, ఏడు రూపాయలకి, ధర తగ్గించారని, రైతుల ఆందోళనలతో, ఆగస్టు 1, జిల్లా కలెక్టర్ జోక్యంతో, సెట్లు, దళారులతో ,రైతులు నాయకులతో, కోడూరులో అనంతరాజుపేట ఆర్టికల్చర్ కాలేజీలో సమావేశమై, ఆగస్టు 5 వరకు, 9 రూపాయలు, ఆరో తేదీ నుంచి, పది రూపాయలు అమలు చేయాలని నిర్ణయించాలని గుర్తు చేశారు. ధర తగ్గించాలంటే తిరిగి సమావేశమై కలెక్టర్ నిర్ణయిస్తేనే ధర తగ్గించాలని హెచ్చరించారు, కానీ పది రోజులు మాత్రం, తొమ్మిది రూపాయలు అమ్మారు. తిరిగి పది రూపాయలతో కొనుగోలు చేయాల్సింది పోయి ఏడు రూపాయలు ధర తగ్గించారని, సబ్ కలెక్టర్, దృష్టికి రైతు సంఘం సిఐటియు ధర్నా చేసి, వచ్చినప్పుడు తిరిగి సబ్ కలెక్టర్ ఆదేశాలతో పది రోజులు తొమ్మిది రూపాయలతో కొనుగోలు చేశారన్నారు. కానీ తిరిగి ఆగస్టు 26వ తేదీ నుండి బొప్పాయి ధర ఐదు రూపాయలకి తగ్గించేసారని, రైతులకుమండిపోతుందని ఆందోళనవ్యక్తం చేశారు. దీంతో రైతులు అప్పుల్లో కూరుకు పోతారని, ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కనీసం రైతులు పెట్టిన పెట్టుబడి రావాలంటే కలెక్టర్ నిర్ణయించిన పది రూపాయలు ధరతో కొనుగోలు చేసే విధంగా అమలు

చేయాలని, కోరారు. అయితే గిట్టుబాటు కావాలంటే 15రూపాయలు తో కొనుగోలు చేయాలని, కోరారు. ఏడాదికష్టపడిన రైతు శ్రమ వృధా అవుతుందన్నారు. బొప్పాయిపంటఅయిపోయిందని, పైఅధికారులుకు తప్పుడు రిపోర్ట్ లు ఇచ్చారని రైతు నాయకులు సబ్ కలెక్టర్ దృష్టి తీసుకెళ్లారు. 50% ఇంకా పంట ఉందని, మొదటి కోత ఇంకా చేయలేదని కొందరు, అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో పంట పొలాలను పరిశీలిస్తే వాస్తవ తెలుస్తాయన్నారు, దసరా దీపావళి, నవంబర్వరకుపంట కోతలు ఉంటాయని తెలిపారు. ధర తగ్గించి ఐదు రూపాయలు నిర్ణయించిన వారిపై చర్యలు తీసుకోవాలని తక్షణం గిట్టుబాటు ధర కలెక్టర్ నిర్ణయించిన పది రూపాయల అమలు చేయించాలని కోరారు.

2019 వరకు వ్యాపారస్తులకు లైసెన్స్ విధానం ఉండేదని,కరోనాలోఎత్తివేస్తారని,తిరిగిపునరుద్ధరించాలని, ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ కంట్రోల్లో దళారులు సెట్లు ఉండాలంటే తప్పనిసరి లైసెన్స్ విధానం అమలు చేయాలని కోరారు. 100 కేజీలు సూట్ పేరుతో, రైతులని దళారులు మోసం చేస్తున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. బొప్పాయి లోడ్ కొనుగోలు ధర రసీదులు ఇప్పించాలని. కలెక్టర్ నిర్ణయించిన, ధర పైన అధికారులు చేత క్రాస్ చెక్ చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు,మామిడిపంటకు,ఉల్లిపాయకు, 12 రూపాయల లెక్కన ధర్ నిర్ణయించారని, బొప్పాయిని కూడా, 15 రూపాయలు నిర్ణయించి, మార్క్ పేడ్ ద్వారా కొనుగోలు చేయాలని, దళారుల వ్యవస్థ రద్దు చేయాలని ,డైరెక్ట్ గా ప్రభుత్వం కొనుగోలుచేయించి,బొప్పాయిరైతులనుఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, కలెక్టర్ తో మాట్లాడి,త్వరలోసమావేశపరిచిచర్యలుతీసుకుంటామని తెలిపారు.

ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేశామని, ఆగస్టు 15 వరకు,కొన్నిఫిర్యాదులువచ్చాయని,దాన్నిఉపయోగించుకోవాలని, రైతులు ఫిర్యాదు చేసిందాన్ని బట్టి చర్య తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, జిల్లాఉపాధ్యక్షులు, చిట్వేల్రవికుమార్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, చిట్వేల్ మండల అధ్యక్షులు, ఏదోటి.ఆదినారాయణ, కొత్తపల్లి ఈశ్వరయ్య, వెంకటరమణ,హరి చరణ్ చౌదరి, కందుల. సుబ్రహ్మణ్యం నాయుడు, రైల్వే కోడూరు రైతు సంఘ నాయకులు,బి.శివకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం గ్రామ కమిటీ ఎంపిక

**చిగురుమామిడి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 3,**

బీసీ సంక్షేమ సంఘంఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ సమక్షములో బీసీ సంక్షేమ సంఘం గ్రామ శాఖ ఎన్నిక నిర్వహించడం జరిగింది.

ఈ ఎన్నికలో గ్రామ శాఖ అధ్యక్షులుగా సిరవేణి సంపత్కుమార్,కార్యదర్శిగాపోతర్లశివాంజనేయులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీరామోజు రాజ్ కుమార్మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలలో బీసీ వాదం బలంగా వినిపిస్తున్న తరుణంలో చట్టసభల్లో బీసీ ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యాన్ని పెంచవలసిన అవసరం ఉంది

అందుకుగాను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో గ్రామాల్లో బీసీ సంఘాన్ని పటిష్టపరిచి బీసీ నాయకులను అధిక సంఖ్యలో గెలిపించు కోవడానికి మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి ప్రాతినిధ్యాన్ని పెంచుతాం.



ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ తాళ్లపల్లి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు చెల్పూరి విష్ణమాచారి, మార్కా రాజ్ కుమార్ మండల నాయకులు, గుడిసె మల్లికార్జున్, పెసరీ శ్రీనివాస్, గంగుల లింగం యాదవ్, గుజ్జుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్లో బీజేపీ బూత్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శుల సమ్మేళనం ముఖ్య అతిథిగా బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు



**జనసముద్రం న్యూస్ 03 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం.**

కరీంనగర్ జిల్లాలో బీజేపీ బూత్ అధ్యక్షులు మరియు ముఖ్య కార్యదర్శుల సమ్మేళనం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరేపు జరగబోయే స్థానిక ఎన్నికల సమరంలో వార్డు మెంబర్స్ నుండి జడ్పీటీసీ వరకు ప్రతి స్థానంలో బీజేపీ అభ్యర్థులు పోటీ చేసి కచ్చితంగా గెలవాలి పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి చేర్చుతూ పోరాటం కొనసాగించాలి అని పిలుపునిచ్చారు ఈ సమావేశానికి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అధ్యక్షత వహించారు అనంతరం ఎల్కతుర్తి మండలం నుండి అన్ని గ్రామాల కార్యకర్తలు మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా కరీంనగర్కు తరలివచ్చారు ఈ సందర్భంగా ముఖ్య పరిణామం చోటుచేసుకుంది దామెర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చల్ల రవీందర్ రెడ్డి చింతలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కుడితాడి సంతాజి బీజేపీలో చేరారు వీరిరువురిని మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ సమక్షంలో కేంద్ర హోమ్ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమాంట్ సభ్యులు బండి సంజయ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కార్యక్రమంలోజిల్లామండలస్థాయి నాయకులు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు - ధర్మపురి సీఐ రాంనరసింహారెడ్డి

**జగిత్యాల సెప్టెంబర్ 03 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ధర్మపురి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ధర్మపురి సీఐ రాంనరసింహారెడ్డి మాట్లాడుతూ,విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ నేరాలకు గురవుతున్న వారిలో యువత ఎక్కువమంది ఉన్నారని, మొబైల్ ఫోన్లలో ఆకర్షణీయమైన ప్రకటనలు చూసి అత్యాశతో మోసగాళ్ల వలలో పడకూడదని హెచ్చరించారు.

ముఖ్యంగా విద్యార్థిలు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని



స్పష్టం చేశారు. అలాగే లాటరీ గిఫ్టులు, మల్టీ లెవల్ మార్కెటింగ్, క్రిప్టో కరెన్సీ, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సైబర్ నేరానికి గురైనప్పుడు వెంటనే 1930 నంబర్‌కుకాల్ చేసి ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు



తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎస్ఐ శ్రీ ఉదయ్ కుమార్, కస్తూర్బా గాంధీ విద్యాలయ ప్రిన్సిపాల్ అరుణ,వైస్ ప్రిన్సిపాల్ మిత్ర,పోలీస్ సిబ్బంది నరేష్,ముస్తఫా,ఉపాధ్యాయులు,విద్యార్థులుపాల్గొన్నరు.

## సెప్టెంబర్ 8న జిల్లాలోని అన్ని ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ముట్టడికి మాల మహానాడు పిలుపు

**- రోస్టర్ విధానంలో మాలలకు తీవ్ర అన్యాయం**
**- రోస్టర్ పాయింట్ 22 నుండి 16 కు తదించాలని డిమాండ్**
**- జీవో నెంబర్ 99 ను తక్షణమే సవరించాలి**
**- ఎస్సీ వర్గీకరణ జివో 99 పాపంలో అందరి ఎమ్మెల్యేల భాగస్వామ్యం ఉంది...అందుకే ముట్టడి**
**- మాల మహానాడు జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.03)జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ పట్టణ కేంద్రంలో జాతీయ మాల మహానాడు మున్సిపల్ అధ్యక్షులు ఎజ్జల రఘు,మండల ప్రధాన కార్యదర్శి గుమ్మడి మురళి ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం,ఉపాధ్యక్షులు పడిగం ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాలలపట్ల సవతి తల్లి ప్రేమ



చూపి అణిచి వేస్తున్న తీరు జీవో 99 తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని,ఎస్సీ వర్గీకరణ జీవో 99లో అందరి ఎమ్మెల్యేల భాగస్వామ్యం ఉన్నందున జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపుమేరకు ఈనెల 8న జిల్లాలోని అన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను మాల మహానాడు ఆధ్వర్యంలో ముట్టడి చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి జీవో 99 వెనక్కి తీసుకోవాలని రోస్టర్ పాయింట్లు 22 నుంచి 1 పాయింట్ కు తగ్గించాలని అదేవిధంగా జీవోను 99 ను సవరించాలని డిమాండ్ చేశారు.

భవిష్యత్తులో మాలల అస్తిత్వాన్ని దెబ్బతీయాలని, ఎవరు చూసినా వారిని పాతాళంలో తొక్కడానికి మాల మహానాడు సిద్ధంగా ఉందని హెచ్చరించారు. దళితుల మధ్య వర్గీకరణ చేసి తీరని అన్యాయం చేస్తున్నారని భవిష్యత్తులో ఉపసంహరించుకోకుంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడితోపాటు అనేకకార్యక్రమాలురూపొందిస్తామని హెచ్చరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పడిగం ప్రవీణ్,టి.రాములు, గుమ్మడి రాము,ఈసామ్ మధు,పర్నాటి సాయికిరణ్, గుమ్మడి అనిల్,ఎస్ బద్రి,మంతూరీ గోపి తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం కు కమిటీ హాలు నిర్మించాలని ఎమ్మెల్యేకు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వినతి.

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి పట్టణంలోని రాయగిరి యాదవ సంఘం విన్నపం చేయగా మల్లికార్జున గుడి వద్దకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రావడం జరిగింది అక్కడ స్వామివారి ఆశీస్సులు తీసుకొని యాదవ సంఘం అధ్యక్షులు మచ్చ రాజు విన్నపం మేరకు 200 కుటుంబాల మేరకు యాదవ కమ్యూనిటీహాల్‌మంజూరు చేయాలని విన్నవించారు దానికి స్పందించి మన ఎమ్మెల్యే వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది కావున వారికి రాయగిరి యాదవుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ఖమ్మం భద్రాచలం పిసిసి ప్రధాన కార్యదర్శి కోఆర్డినేటర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ పొత్తశెట్టి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ యాదవ సంఘం ఉపాధ్యక్షులు మేడ బోయిన మల్లేష్ యాదవ్ యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ జిల్లా మాజీ కార్యదర్శి ఎం డి పసిహుద్దీన్ బత్తిని జితేందర్మేకల వెంకటేష్ కొత్త మల్లేష్ కొత్త జాంగిర్ మల్ల పోయిన శ్రీశైలం అందే దశరథ ముద్ద ఉపేందర్ వల్లాల శేఖర్ శ్రీపతి నరసింహ ఔశెట్టి నవీన్ కొత్త సాయి కొత్త భరత్ కొత్త శ్రీశైలం మెడబోయినయాదగిరి మల్ల పోయిన మల్లయ్య చిన్న మహేష్ మల్లబోయిన లింగస్వామి ఔశెట్టి శ్రీశైలం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైద్య మరియు ఆరోగ్య శాఖ ఉద్యోగుల కాలనీలో చెత్తా, చెదారంతో అనారోగ్యం





**జనసముద్రం న్యూస్ కరీంనగర్, సెప్టెంబర్03**

కరీంనగర్ జిల్లాలోని వైద్య మరియు ఆరోగ్య శాఖలోని ఉద్యోగులకు నివాస గృహాల నిర్మాణానికి వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వర్గీయ ఎస్.పీ. దయానంద్, ఎం.పాపారావు, గోవిందరావు, ఎస్.భాగ్యవతి దయానంద్,ఖాజా గౌసొద్దీన్ అహ్మద్ , మహమ్మద్ ఖాన్ తదితరులతో కలిసి 1983 వ సంవత్సరంలో ఏర్పాటు చేసుకున్న మెడికల్ ఎంప్లాయీస్ కొ ఆపరేటివ్ హౌజ్ బిల్డింగ్ సొసైటీ ద్వారా కొత్తపల్లి మండలం రేకుర్తి శివారు ప్రాంతంలో దాదాపు 18 ఎకరాల విస్తీర్ణంలో మెడికల్ ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ హౌజ్ బిల్డింగ్ సొసైటీ సొసైటీ ద్వారా కొనుగోలు చేసుకున్న స్థలాల్లో ప్రస్తుతం కొంత మంది స్థల యజమానులు నివాసాలుఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. మరి కొంత మంది ప్లాట్ యజమానులు నివాసాలు ఏర్పాటు చేసుకోవడానికి సన్నాహాలు చేస్తుకుంటున్న సమయంలో ఈ ప్లాట్లలో కొంత మంది వ్యక్తులు చెత్త,చెదారం పోస్తూ ఉండటంతో ఈ ప్రాంతంతో పాటు లక్ష్మీపురం శివారులోని ఆర్.ఎస్.డి హిల్స్ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతుంది. ప్రక్కనే ఉన్న ఇందిరమ్మ కాలనిలోని కొంత మంది స్థానికులు ఈ ప్లాట్ల లోనే బహిర్భూమికి వెళ్ళుతుండటంతో కష్టపడి కొనుక్కున్న తమ ప్లాట్లలో ఇండ్లు నిర్మించుకొని నివాసాలు ఏర్పర్చుకొని జీవిద్దామని ఆలోచిస్తుంటే చెత్తతో పాటు దుర్గంధం వెదజల్లుతుండటంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు ప్లాట్ యజమానులు మీడియా ఎదుట వాపోయారు. ప్రక్కనే ఉన్న మున్సిపల్ చెత్త వాహనదారులను ఈ విషయం గురించి ప్రశ్నిస్తే తమకు చెత్తతో సంబంధం లేదని అన్నారు.లక్ష్మీపూర్, మల్కాపూర్ తదితర ప్రాంతాల నుండి ట్రాలిలలో వచ్చి ఇక్కడ చెత్త వేస్తున్నారని కొంత మంది స్థానికులు మీడియా ఎదుట వాపోయారు. అధికారులు,నాయకులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

## ఎంపీ ఈటలకు వినతి పత్రం అందజేసిన అఖిలపక్షం పార్టీలకు చెందిన రైతులు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.03)జనసముద్రం న్యూస్**

ఉమ్మడి ఘట్కేసర్ మండల్ పరిధిలోని రైతులకు తెలంగాణ ప్రభుత్వం నుండి రావాల్సిన రైతుబంధు పథకం రాక ఉమ్మడి ఘట్కేసర్ మండల రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.వీరికి మద్దతుగా బిజెపి పార్టీ మరియు బిఆర్ఎస్ పార్టీ,కాంగ్రెస్ పార్టీ వాళ్ళు అఖిలపక్షం పార్టీలకు చెందిన అందరూ రైతులతో కలిసి మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి రైతులకు మద్దతుగా మేడ్చల్ బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఘట్కేసర్ మండల మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్,బిజెపి



రాష్ట్ర నాయకులు రామోజీ,ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్,నాయకులు ధర్మారెడ్డి మరియు ఎదులాబాద్ బిజెపి సీనియర్ నాయకులుగట్టుపల్లిమల్లేష్(ఈటెలమల్లేష్),



కొర్రెముల బిజెపి నాయకులు మహేష్ గౌడ్ మరియు ఉమ్మడి ఘట్కేసర్ మండల రైతులు అందరూ ఈటల రాజేందర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## లక్షట్ పేట డిగ్రీ కళాశాల లో రెగ్యులర్ ప్రిన్సిపాల్ ని వెంటనే నియమించాలి

**- సంవత్సరం కాలం గడుస్తున్నా ప్రధాన ప్రొఫెసర్ లేకపోవడం**
**- కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు**
**- పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం**

**ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 04**

లక్షట్ పేట మోడల్ డిగ్రీ కళాశాలలో రెగ్యులర్ ప్రిన్సిపాల్ ని వెంటనే నియమించాలి అని పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం డిమాండ్ చేశారు

లక్షట్ పేట డిగ్రీ కళాశాల లో అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయి

బోధనలుసరిగ్గాఉండడంలేకవిద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు

కామర్స్ లెక్చరర్ అయినా సంతోష్ కి ప్రిన్సిపాల్ బాధ్యతలు అప్పజెప్పడం వల్ల కామర్స్ సబ్జెక్టు బోధించడంలో వైఫల్యం చెందుతున్నాడు.

చాలామంది విద్యార్థులు కామర్స్ లో ఫెయిల్ అయ్యారు. విద్యార్థులు ఇటు కాలేజీ లోపల జరిగే సమస్యలు కాలేజీ గ్రౌండ్లలో జరిగే సమస్యలు చెప్పుకున్నప్పటికీ ఇన్చార్జి ప్రిన్సిపల్ పరిష్కరించడంలో వైఫల్యం చెందూతున్నాడు




అని విమర్శించారు.

కామర్స్ సబ్జెక్ట్ అర్థం కాక ఫిర్యాదు చేద్దామంటే కామర్స్ లెక్చరరే ప్రిన్సిపాల్ అవడంవల్ల విద్యార్థులు ఫిర్యాదు చేయడంలో భయపడుతున్నారు.

డిగ్రీ కళాశాల విద్యార్థులు తీవ్ర అసహనానికి లోనవుతూ ఇబ్బందులు పడుతున్నారు, ఇది విద్యార్థుల భవిష్యత్తు మీద తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది కాబట్టి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే మోడల్ డిగ్రీ కళాశాలకి రెగ్యులర్ ప్రిన్సిపాల్ ని నియమించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈకార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు పాల్గొన్నారు

## గణనాథుని దర్శించుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.03) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ పట్టణ కేంద్రంలోని హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదిరిన గణనాథుని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

.ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,నాయకులుఎండిమోయిన్,ఎండి మస్తాన్, ఎలుగుల నరేందర్,యువజన సంఘం సభ్యులు చాణక్య,శివయాదవ్,జహంగీర్,రవి,సురేష్,గౌతమ్,



అజయ్,శివకుమార్,దిలీప్,మహేష్ కుమార్,సోహెల్, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బొక్క జైపాల్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.03)జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండలలోని పడమటి సోమారం,రాఘవపురం,గుర్రాల దండి,గోగిలి తండా,చౌక్లతండా గ్రామాలలో పర్యటించి వినాయక మండపాలు సందర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీబీనగర్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ కాకతీయ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ అవేర్నెస్ ప్రోగ్రాం





**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 03**

బుధవారం రోజు కరీంనగర్ నుండి సైబర్ సెక్యూరిటీ టీం స్థానిక హుజురాబాద్ లోని కాకతీయ కళాశాలలో సైబర్ నేరాల గురించి, వాటి పర్యవసానల గురించి, అలాగే ఆన్లైన్‌గేమ్స్‌గురించి,డ్రగ్స్‌గురించి అవగాహన కల్పించడం జరిగింది. వాటి లక్ష్యాలు గురించి చెప్పారు.

సైబర్‌బెదిరింపులగురించిప్రజలలో అవగాహన పెంచడం, ఆన్‌లైన్‌లో సురక్షితంగా ఉండటానికి వ్యక్తులకు సాధికారత కల్పించడం, సంస్థలు తమ డేటా మరియు నెట్‌వర్క్‌లనుహానికరమైనదాడులనుండిరక్షించుకోవడంలో సహాయపడటం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణుమాధవ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రెడ్డి, డైరెక్టర్లు తిరుపతి రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు

## వినాయక నిమజ్జనం సందర్భంగా రోడ్డు మరమ్మత్తులు చేయించిన ఈవో

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి జన్నారం మండలం సెప్టెంబర్ 3 :**

బుధవారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లోని పోనకల్ గ్రామపంచాయతీ ఈవో రాహుల్ మండల కేంద్రంలోని పెద్ద వాగు కు ఆనుకొని ఉన్న రోడ్డు గత పది రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల కోతలకు గురై రోడ్డు చెడిపోవడంతో వినాయక నిమజ్జనం చేయుటకు ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటుందని తెలుసుకున్న పొనకల్ ఈవో ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకొని రోడ్డు మరమ్మత్తులు సుమారుగా 150 ట్రిప్పుల మట్టిని పోసి రోడ్డు బాగు చేశాడు అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనం రోజు లైటింగ్ ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు వాగు



దగ్గర గజ ఈతగాళ్లను ఏర్పాటు చేస్తామని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని ఆయన చెప్పారు

## తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ - ఉప్పల వెంకటేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్లికట్ట గ్రామస్తులు:



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3**

కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరోజు హైదరాబాదులోని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ అన్న గారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

ఇందులో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ ,గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భీమయ్య గౌడ్, బలగం కేశవులు,కంఠం రవి, మట్ట స్వామి గౌడ్, తిరుపతయ్య, యాదయ్య, చంద్రయ్య,బాల్ చెన్నయ్య,తిరుపతి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# అఖిలభారత కోలి సంఘం ముదిరాజ్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కురుపాల విజయ్ కుమార్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.03)జనసముద్రం న్యూస్:**




ఘట్కేసర్ మండల్ చౌదరిగుడా నివాసి కొరుపాల విజయకుమార్ ముదిరాజ్ డి 9 టీవీ తెలుగు ఛానల్ సీఈవో ఘట్కేసర్ మండల బిసి ప్రచార కార్యదర్శి బుధవారం రోజున సికింద్రాబాద్ ఒక ప్రైవేటు హోటల్లో ఆల్ ఇండియా కోలీ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలభారత కోలి సంఘం ముదిరాజ్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ పోస్ట్ ఇచ్చినందుకు నేను ఈ సంఘానికి శాయశక్తుల పనిచేస్తానని, అలాగే మా జాతికొరకు అంకితభావంతో పనిచేస్తాను నన్ను గౌరవించినందుకు మా సంఘ సభ్యులకు అలాగే నా తోటి కొత్తగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని అని అన్నారు.

# విద్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న చెట్ల తొలగింపు



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3**

కల్వకుర్తి మండలం తురకలపల్లి గ్రామం 1వ వార్డులో విద్యుత్ వైర్లకు అడ్డంగా చెట్లు పెరిగాయి దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో గ్రామ ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేరెడ్డి విజేందర్ రెడ్డి స్వయంగా ముందుకు వచ్చి సంబంధిత అధికారులతో మాట్లాడి విద్యుత్ సరఫరాను నిలిపివేసి చెట్ల తొలగింపు పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కూడా సహకారం అందించగా, ఎలక్ట్రిసిటీ శాఖ లైన్మెన్ సమస్యను పరిష్కరించారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్న మేరెడ్డి విజేందర్ రెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

# అనాథ వృద్ధులకు అండగా వాసవి వాగ్దేవి క్లబ్

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 03**

వాసవి వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు వాసవి వాగ్దేవి క్లబ్ సేవా చాటింది. మంకమ్మతోట మహిళా కాలేజ్ ఎదురుగా నివసిస్తున్న అనాథ వృద్ధ వైశ్య దంపతులకు వారం రోజుల పాటు సరిపడ నిత్యావసర సరుకులను వారి ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు.

ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు రూపశ్రీ, జనరల్ సెక్రటరీ వొజ్జల రాజమణి,సభ్యులు జావ్వజి స్వాతి దంపతులు పాల్గొని వృద్ధులను పరామర్శించారు.

సమాజంలో బాధితులకు అండగా నిలవడం అందరి బాధ్యత అని వారు పేర్కొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్. 3.నల్గొండ జిల్లా. దేవరకొండ**

దేవరకొండ పట్టణంలోని 12వ వార్డు శివాజీ నగర్ కాలానికి చెందిన సజీత్ హుస్సేన్ వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో గైర్హాజరు కాగా నేడు దేవరకొండ పట్టణంలోని వారి స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటుపట్టణకాంగ్రెస్పార్టీఅధ్యక్షులు యునూస్,నాయకులు నారాయణ నాయక్. మాజీ.కౌన్సిలర్ ఇలియాస్. వై ఎస్.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి ఆధ్వర్యంలో కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవం

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.03)జనసముద్రం న్యూస్**

భువనగిరి ఎమ్మార్వో కార్యాలయం,కలెక్టర్ కార్యాలయంలో మహిళా శక్తి ఆధ్వర్యంలో కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంబించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంత రావు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కరరావు,ఆర్డీవో కృష్ణారెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడెం సంజీవరెడ్డి,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాయికల్ పట్టణంలో గణేష్ యూత్ వారి అన్న ప్రసాదం





**రాయికల్ (సెప్టెంబర్.03)జనసముద్రం న్యూస్**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో పలు వీధులలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నారు కొన్ని వీధులను అన్నప్రసాదం వివిధ సాంస్కృతి కార్యక్రమాలు ప్రజలు తండోపతండాలుగా వినాయక పండుగ సందర్భించి వారు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద్ స్వీకరిస్తున్నారు

పట్టణం లో మత్తడి వాడాలో గణేష్ యూత్ఏర్పాటుచేసిన అన్న ప్రసాదము కు విశేష జనం రావడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయికల్ మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ మహేంద్ర బాబు హాజరై ఈ వినాయకుడు గణేష్ యూత్ వారు కొన్ని సంవత్సరాల నుండి ఏర్పాటు చేస్తున్నారని రోజురోజుకు పెరుగుతున్న భక్తుల దృష్ట్యా అదేవిధంగా భక్తులకు అన్న ప్రసాదం అందజేస్తున్నారు అని డాక్టర్ మహేంద్ర బాబు అన్నారు

# గణేష్ నవరాత్రులు పురస్కరించుకుని ఇందిరానగర్ అరుంధతి యూత్ అన్నదానం ..

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరిపట్టణంలో అరుంధతి యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు జాలిగం విఘ్నేష్, మాజీ మునిసిపల్ చైర్మన్ బట్టె జహాంగీర్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ , పీసీసీ ప్రధాన కార్యదర్శి పొట్నక్ ప్రమోద్ కుమార్, యువ నాయకులు సోషల్ వర్కర్ ఎండి ఇలియాస్ డాక్టర్ ఆర్కే స్ ఫౌండేషన్ చైర్మన్ ర్యాకల శ్రీనివాస్, మాజీ కౌన్సిలరు పడిగల ప్రదీప్ , దర్గాయి హరిప్రసాద్, సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు , పిట్టల బాలరాజు, ఆనంద్ తాడేం రాజు దేవరకొండ నర్సింహాచారి, రత్నపురం శ్రీశైలం, పెరుమాండ్ల ధరణి కుమార్, బండారు రవివర్ధన్, కరకాల సుదర్శన్, బట్టె సుదర్శన్, సిలివేరు రమేష్,



చిలుకమారి గణేష్, బుషపాక ఈశ్వర్ బాబు, బర్రె నరేందర్, ఎడ్ల భరత్ , ఐలాపురం బాబు, దర్గాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు

నాయకులు మాట్లాడుతూ మట్టి వినాయకుడిని ప్రతిష్టించి సాక్షాత్తు అరుణాచల శివుడే



ప్రత్యక్షమయ్యేలా చేశారని యూత్ సభ్యులను అభినందించడం జరిగింది. అలాగే ఇందిరానగర్ ప్రజలు మరియు భువనగిరి పట్టణం సుభిక్షంగా ఉండాలని పూజలు జరిపించారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీ లకు రిజర్వేషన్లు ఇస్తుందన్న నమ్మకం లేదు
## బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్



**జనసముద్రం మంచిర్యాల్ సెప్టెంబర్ 03**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్ట కుండా దాదాపు 8 నెలలు కాలాన్ని వృధా చేసిందని, మొక్కుబడిగా కమిటీలు వేస్తూ చివరకు కులగణన రిపోర్టు సైతం బయట పెట్టలేదని అలాంటప్పుడు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటే ఎలా నమ్ముతామని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ ఇచ్చిన ప్రకటనలో అనుమానం వ్యక్తం చేశారు. తమిళనాడు తరహాలో ఆర్టికల్ 31సి ప్రకారం చట్టం చేసి దాన్ని 9వ షెడ్యూల్లో చేర్చితే 31బి ప్రకారం రాజ్యాంగ రక్షణ ఉండే అవకాశాలు ఉంటాయని అప్పుడే ఈ పద్ధతి ప్రకారం ముందుకు వెళ్తే న్యాయస్థానాల్లోనూ కొట్టి వేసే పరిస్థితి ఉండదని,బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

బీసీ రిజర్వేషన్లపై ముందుకు పోయి బీసీలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ భావించి తమిళనాడు రాష్ట్ర తరహాలో ప్రయత్నాలు చేసి ముందుకు వెళ్లి ఉంటే బీసీ రిజర్వేషన్లు ఇస్తుందన్న నమ్మకం బీసీ సమాజంలో కలిగేదని అన్నారు.

రాష్ట్రంలో అన్ని ప్రధాన పార్టీలను నడిపిస్తున్నది అగ్రవర్ణ నాయకులే కాబట్టి వాళ్ల రాజకీయ లబ్ధి, స్వలాభం కోసమే బీసీ రిజర్వేషన్ల అంశాన్ని వాడుకుంటున్నట్లు స్పష్టంగా అర్థం అవుతుందని అన్నారు. చాలా రాష్ట్రాల్లో రిజర్వేషన్లను జీవోల ద్వారా 50 శాతం దాటి ఇవ్వాలని చూసినప్పుడు కోర్టులు కొట్టివేయడం చూసామన్నారు..

గతంలోఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అలాగే కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రిజర్వేషన్ల పెంపు కోసం ప్రయత్నించగా హైకోర్టులు కొట్టివేసిన సంగతిని మరువద్దన్నారు..



# సామూహిక నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేద్దాం

## హిందూ ఉత్సవ సమితి చొప్పదండి

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

ప్రతిసంవత్సరంహిందూ ఉత్సవ సమితి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకునే సామూహిక నిమజ్జనోత్సవాల్లో చొప్పదండి పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని హిందూ ఉత్సవ సమితి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సంధర్భంగా చొప్పదండి పట్టణంలోని మార్కండేయ దేవాలయం నందు సామూహిక గణేష్ నిమజ్జనోత్సవ కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు పూర్తి చేసుకున్న తర్వాత రోజునే శుక్రవారం గణేష్ నిమజ్జనం చేయాలని ఉత్సవ సమితి నిర్ణయించిందని, ఈ మేరకు హిందూ సమైక్యతను చాటి చెప్పేందుకు ఏర్పాటు చేయబడ్డ వినాయక నిమజ్జనోత్సవాల్లో భాగంగా 5వ తేది శుక్రవారం రోజున మధ్యహ్నం 2 గంటల నుండి స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, ఈ ఉత్సవంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ఎన్నం మునీందర్ నాయకులు కటుకం మల్లిఖార్జున్, మోలుమూరి రమేష్, దండె లింగన్న, దూస రాము, పొన్నాల తిరుపతి, బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేష్, చిల్ల శ్రావణ్, దండే సత్యానందం, గుర్రం ఆనంద రెడ్డి, దండే మహేష్, గుండేటి శివ శంకర్, చెట్టిపెల్లి కిషన్, ఉడుత శంకరయ్య, సిరిపురం శ్రీనివాస్, భోగ హరికిషన్, సిరిపురం లింగమూర్తి, ఆంజనేయులు, అనుమండ్ల లక్ష్మీరాజం, రాజు బద్దం శశి, స్వర్గం శ్రీనివాస్, జాగిరి రాజేందర్, ఎలిగేటి నాగరాజు, సంతోష్ గుప్తా, గుండ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ నాయకులు ముందస్తు అరెస్టు.



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3.

భద్రాద్రి జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో సీఎం రేవంత్ బుధవారం పర్యటన ఉందని అశ్వారావుపేట నియోజకవర్గం లో అర్ధ రాత్రి బి ఆర్ఎస్ జిల్లా నాయకులు వేముల హరీష్ , అన్నపరెడ్డిపల్లి మండల యువజన విభాగం అధ్యక్షుడు వెంకటేష్ , కిరణ్ తదితరులను అరెస్ట్ చేసిన భద్రాద్రి జిల్లా పోలీసులు.ఈ సందర్భంగా హరీష్,మాట్లాడుతూ ఒక ప్రక్కన కాలికి గాయం అయింది అన్నా వినకుండా ఉన్నతాధికారుల ఆదేశాలు అని చెప్తున్నారు అని ప్రజా పాలన పేరు చెప్పుకుంటూ అర్ధ రాత్రి ఈ అక్రమ అరెస్ట్ లు ఏంటి అని, ఒక పక్కన సీఎం తన గురువు కోసం కాళేశ్వరం బాగు చేయకుండా , మరో పక్కన ఇక్కడ సీతారామ నీటిని తన చేతులు మీదగా మోటార్లు స్విచ్ ఆన్ చేసి కృష్ణా జిల్లాకు తరలించారని, బూతులు మాట్లాడటం కోతలు కోయటం తప్ప పరిపాలన చేతకాదు అని, ఈ గిరిజన జిల్లాలో అధికారంలోకి వచ్చి 2 సం" లు అవుతున్నా సీతారామ డిస్ట్రిబ్యూటరీ కాలువలలో ఒక్క తట్టడు మట్టి కూడా తీయకుండా కాలయాపన చేయటం కూడా ఆంధ్రా నాయకులతో కుట్రలో భాగమే అని , ఈ జిల్లా మంత్రుల కమిషన్ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతుంది అని , రాష్ట్రాన్ని గజ దొంగల ముఠా పాలిస్తుంది అని, వీరందరినీ తెలంగాణ ప్రజలు తరిమి కొట్టే రోజు దగ్గరలోనే ఉంది అని తెలియజేశారు.

# వర్షలకు రాయికల్ మండలం పోలాలలో ఇసుక మేటలు



రాయికల్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3.

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పలు గ్రామాలలో ఒర్రెలు వాగులు పొంగడంతో పొలాలలో ఇసుక మేటలు ఏర్పడడం జరిగింది.

మండల కేంద్రమైన రాయికల్ కోపులకట్ట తెగిపోయి దాదాపు 100 ఎకరాలు పంట నష్టం అదికాక వర్షపు నీరు ఎక్కువ కావడంతో రాయికల్ మత్తడి నుండిఊగి వాగు ద్వారా నేరుగా మూట పెల్లి వారకు100 ఎకరాల పొలాలు, కల్లూరి నారాయణ కు చెందిన మూడు ఎకరాల పొలంలో మొత్తం ఇసుక మేటలు ఏర్పాడ్డాయి మూట పెల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎలేటి రాజేందర్ రెడ్డి చెందిన రెండెకరాలలోని వరి పొలం పూర్తిగా దెబ్బ తినడం జరిగింది అలాగే ఇట్టి పొలంలో పెద్ద ఎత్తున ఇసుక మేటలు ఏర్పడ్డాయి అలాగే మండలములోని పలు గ్రామాలు ఇదే పరిస్థితి ఈ విషయంలో మండల అధికారులు రెవెన్యూ అధికారులు అగ్రికల్చర్ అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదు ఇక వ్యవసాయ అధికారులు మాత్రం మండల కేంద్రంలో ఉన్న వ్యవసాయ కార్యాలయం కు అధికారులు ఎప్పుడు వస్తారు ఎప్పుడు పోతారు తెలియదు అందు గురించి జిల్లా స్థాయి ఉన్నతాధికారులు రాయికల్ మండలంలో పర్యటించి రైతులకు న్యాయం చేయాలి

# విద్య ద్వారానే ప్రపంచంతో పోటీ పడగలం







- రాష్ట్రం ఎదగాలంటే,సమాజం మారాలంటే,విద్య ఒక్కటే మార్గం.
- రాబోయే యాభై.నూరు. ఏండ్లు.అవసరాలను దృష్టిలో పెట్టుకుని,
- భవిష్యత్తు బలపడేలా విద్యారంగాన్ని పటిష్టం చేస్తున్నాం
- ప్రతీ విద్యార్థి కలల్ని సాకారం చేస్తాం.
- సమానత్వ సమాజం కోసం,ప్రపంచ పోటీలో నిలబడటానికి,మనకు తోడుగా నిలిచేది విద్య మాత్రమే.
- ప్రతి క్షణం ప్రజల కోసం.ప్రతి అడుగు నియోజకవర్గ అభివృద్ధి కొరకు
- పల్లె సీమల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం చేస్తున్న మహా యజ్ఞం:ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3.
నల్గొండ జిల్లా. నేరేడు గొమ్ము

నేరేడుగొమ్ము మండల కేంద్రంలో.జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్"కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులతో కలసి పర్యటించి,గ్రామ ప్రజలకు నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడిక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.

ప్రజా సమస్యలు తెలుసుకోవడం, తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించడం, ప్రజాక్షేత్రంలోకి అధికారులు తీసుకువెళ్లడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని ఎమ్మెల్యే అన్నారు.పేద ప్రజలకు అండగా,ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలకు ప్రజల్లో విశేష స్పందన ఉంది అన్నారు.

ప్రజా పాలన అద్భుతమైన ఫలితాలను ఇస్తుంది.

రైతు రుణమాఫీ , రైతు భరోసా , రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలకు ప్రజల్లో మంచి స్పందన ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,మండల ముఖ్య నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యూ ఐ.నాయకులు, గ్రామ నాయకులు,అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram